

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

ఆదివారం 28 జూలై 2024 11పేజీలు


## కేంద్రాన్ని బదనాం చేసేందుకే

# అసెంబ్లీ తీర్మానం

- అసెంబ్లీ బడ్జెట్, కాంగ్రెస్ 6 గ్యారంటీలు = గాడిద గుడ్డే
- 64 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, 8 మంది ఎంపీలు = గాడిద గుడ్డే
- కేసీఆర్ బాటలోనే రేవంత్ రెడ్డి నడుస్తున్నట్లుంది
- కాళేశ్వరంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలాడుతున్నాయి
- అవకాశమొస్తే కాంగ్రెస్ లో బీఆర్ఎస్ విలీనమవడం ఖాయం
- కేటీఆర్ నాస్తికుడు.... హిందూ ధర్మాన్ని అవమానించాడు
- బీఆర్ఎస్ నేతలు తక్షణమే తెలంగాణ ప్రజలకు, భక్తులకు క్షమాపణ చెప్పాలి
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**సూర్య ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి**

కేంద్రాన్ని బదనాం చేసేందుకే కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు అన్యాయం చేశారంటూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేశారని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు.శనివారం కరీంనగర్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ లో లక్షా 9 వేల కోట్ల నిధులు కేంద్రం నుండి వచ్చేవే...మరి తెలంగాణకు పైసా ఇవ్వలేదని సిగ్గు లేకుండా ఎట్లా తీర్మానం (మిగతా 2లో)

### ఇతర దేశాలకు ఉత్పత్తులు

## ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలి

- మహిళలు ఆ విధంగా కష్టపడాలి
- వ్యాపార రంగంలో రాణించాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

మహిళా సంఘాల ప్రతినిధులు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంతో ఇతర దేశాలకు ఉత్పత్తులు ఎగుమతి చేసేలా ఎదగాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం, మెప్మా కార్యక్రమాలతో పాటు వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్కెట్ను స్టడీ చేయాలని, ఆ విధంగా ఉత్పత్తుల అందించేందుకు ప్లాన్ చేసుకోవాలని సూచించారు. మహిళా శక్తి కార్యక్రమంతో మహిళలు వివిధ వ్యాపార రంగాలను ఎంచుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. పచ్చల్ల తయారీ, (మిగతా 2లో)



## మంత్రి గారు...

## హుజురాబాద్ డిపోకు బస్సులు పెంచరా...!?

### - డొక్కు బస్సులతో కార్మికుల యాతన

**సూర్య, హుజురాబాద్.**

ఎంతో చరిత్ర ఉన్న హుజురాబాద్ బస్ డిపోలో బస్సుల సంఖ్య తక్కువగా ఉందని, ప్రయాణికులకు మరింత సౌకర్యం కలిగించడం కోసం డిపోకు కొత్త బస్సులను కేటాయించాలని జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను ప్రజలు కోరుతున్నారు. హుజురాబాద్ ఆర్టీసీ బస్ డిపో లో ప్రస్తుతం మొత్తం 65 బస్సులు ఉండగా అందులో ఆర్టీసీ బస్సులు 45, అద్దె బస్సులు 20 కలవు. ఆర్టీసీకి చెందిన 45 బస్సుల్లో 40 బస్సులు పాతవి. ఐదు మాత్రమే కొత్తవి అందులో ఒకటి ఎక్స్ప్రెస్ ఒకటి పల్లె వెలుగు మూడు సూపర్ లగ్జరీలు మాత్రమే. మిగతా 40 బస్సుల్లో మినీ పల్లె వెలుగు బస్సులు 11. ఈ బస్సులు 4 రకానికి చెందినవి . ఈ బస్సులు ఎప్పుడు ఎక్కడ రిపేర్ కి వస్తాయో తెలియని దుస్థితి నెలకొంది.



2లో..

## మాదక ద్రవ్యాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు

**సూర్య రాజన్న సిరిసిల్ల** 2లో..

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ
- గంజాయి నియంత్రణకు ప్రత్యేక డ్రైవ్
- డ్రగ్స్ నియంత్రణకు అవగాహన కార్యక్రమాలతో పాటు విస్తృత తనిఖీల నిర్వహణ
- మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



## ఐటీఐ అభివృద్ధికి పకడ్బందీ చర్యలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి** 2లో..



# హరిత బయో ప్రోడక్ట్స్ కంపెనీ ఎంప్లాయిస్, కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాడుతుంది

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య**

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలోగల హరిత బయో ప్రొడక్ట్స్ ఇండియా కంపెనీ ఉద్యోగ, కార్మికుల హక్కుల కోసం నిరంతరం ఏఐటియుసి పోరాడుతుందని గత కొన్నిసంవత్సరాల నుంచి పోరాటం చేసి అనేక హక్కులను కూడా సాధించి పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు.ఇంకా పెండింగ్ లో ఉన్న హక్కుల సాధన కోసం నిరంతర పోరాటం చేస్తుందని ఏఐటియుసి జిల్లా కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య పిలుపునిచ్చారు.ఫ్యాక్టరీ ఆవరణలో ఉద్యోగులు ,కార్మికుల జనరల్ బాడీ సమావేశం కీసర రాములు అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంకి హాజరైనసమ్మయ్య మాట్లాడుతూ కార్మికుల వేతనాలు, పిఎఫ్ ,ఈఎస్ఐ, మెడికల్, ఇన్సూరెన్స్ మరియు ఇతర సమస్యల పైన కంపెనీ యజమాన్యంతో పోరాటం చేసి నూతన అగ్రిమెంట్లు చేసుకోవడం జరిగినదని తెలిపారు. యాజమాన్యంతో ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి దసరా పండగ ముందు అగ్రిమెంట్ చేసుకోవడం జరుగుతుందని మళ్లీ అక్టోబర్ ముందు సమస్యల కొరకు డిమాండ్ నోటీసు కూడా ఇవ్వడం జరుగుతుంది అని కార్మికుల



,ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీయడానికి అనేక రకాలుగా కొంతమంది ప్రయత్నం జరుగుతున్నది దీనిని కార్మికులు తిప్పి కొట్టాలని ఏఐటీయుసీ గా పిలుపు నిస్తుమన్నారు. కొత్త సంఘాల పేర వచ్చే వారి మాటలు నమ్మొద్దని కార్మికుల మధ్య ఉద్యోగుల మధ్య అనేక రకాల అవంతరాలు సృష్టించడానికి ప్రయత్నం జరుగుతున్నదని దీనిని ఎవరు కూడా నమ్మవద్దని ఐక్యంగా ఉండి పోరాటాలు చేయాలని ఏఐటి యుసి అనుబంధ సంఘంగా ఎల్లవేళలా హరిత బయో ప్రొడక్ట్స్ కంపెనీ ఎంప్లాయిస్ ,హమాలి హ్యాండ్ లేబర్ యూనియన్ గా ఉండుకుంటూ కార్మికుల అభివృద్ధి ఫ్యాక్టరీ అభివృద్ధి కొరకు ఏఐటీయుసీ ముందుండి పోరాటం చేస్తుందని ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటుందని వెనకాడ బోదని ఉద్యోగులకు కార్మికులకు హామీ ఇవ్వడం కంపెనీలో అనేక చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పటికి కూడా మేనేజ్మెంట్ తోటి నిరంతరం వారి యొక్క హక్కుల కోసం పోరాటం చేస్తు. సమస్యలు పరిష్కరిస్తుందని గతంలో కార్మికులు మరణిస్తే వారి కుటుంబాలకు కూడా ఎక్స్గ్రేషియా ఏఐటీయుసి ముందుండి పోరాటం చేసి వారి కుటుంబాలకు ఇప్పించిందని ఇక ముందు కూడా కార్మికుల ఐక్యత తోటి మేనేజ్మెంట్ తో హక్కుల కోసం పోరాటం చేసి మరిన్ని హక్కులు సాధించుకోవడానికి ముందుంటుందని భవిష్యత్తు పోరాటాలకు ఉద్యోగులు కార్మికులందరూ కలిసి ఉండాలని కోరినారు.అనంతరం సమస్యలపై చర్చించి డిమాండ్స్ కాపీని యజమాన్యానికి ఇవ్వాలని అట్లాగే రానున్న భవిష్యత్తులో ఐక్య ఉద్యమాలు చేయడానికి పూనుకోనాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో కృషి హరిత బయో ప్రొడక్ట్స్ కంపెనీ ఎంప్లాయిస్ హమాలి అండ్ లేబర్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు పిట్టల శ్రీనివాసు, ఉపాధ్యక్షులు కీసర రాములు , ప్రధాన కార్యదర్శి, ఇలవేణి శ్రీనివాసు, కార్యదర్శులు కీసర సంపతి, గుంటి పరమేశు , కొంకటి రాయమల్లు , నల్ల శ్రీనివాస్ ఎంప్లాయిస్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో న్యాయ సేవా సదస్సు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల కరీంనగర్ లో శనివారం కళాశాల ప్రిన్సిపాల్ కే రవీందర్ రెడ్డి అధ్యక్షతన న్యాయ సేవా సదస్సు ఉమెన్ సెంట్రిక్ స్కీమ్ స్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించ నైనది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్జడ్జ్ వెంకటేష్ వినియోగ చట్టాల గురించి వివరించారు. అదేవిధంగా డిఎల్ఎస్ఏ ఉమెన్ సెంటర్ స్కీమ్స్ చట్టాల గురించి వివరించారు. షీ టీం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలత స్మార్ట్ ఫోన్ ఉపయో గాలు అనర్ధాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కౌమారదశలో విద్యార్థులపై సినిమాల ప్రభావం గురించి చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంపత్ వివరించారు. ప్రతి విద్యార్థి పూర్తిస్థాయిలో చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే సామాజిక రుగ్మతలను పారదోలే అవకాశం ఉందని వక్తలు అభిప్రాయ పడ్డారు. ఇట్టి కార్యక్రమంలో డా.జి వెంకట రాజి రెడ్డి, కేడిఎస్ సూపర్వైజర్ స్వప్న ,శ్రీలత ,డిహెచ్ఈ డబ్ల్యు కోఆర్డినేటర్, అధ్యాపకులు మాధవి, లత ,పూజ తోపాటు సీనియర్ అద్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.





# బ్లూ బెల్స్‌లో బోనాల పండుగ సంబరాలు

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ పట్టణం హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాల శనివారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంప్రదాయాన్ని చిహ్నమైన బోనాల పండుగ ప్రత్యేక ఆషాడమాసంలో ప్రతి ఒక్క గ్రామంలో ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. గ్రామ దేవతలైన పోచమ్మ మైసమ్మ ఎల్లమ్మ మహంకాళి అమ్మ పెద్దమ్మలకు పసుపు కుంకుమలు సరైన వండి అందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రతి ఒక్కరు పూజిస్తారు. బ్లూ బెల్స్ పాఠశాల ప్రిన్సిపల్ జంగా సునిత మనోహర్ రెడ్డి పాఠశాల ఆవరణలో బోనాలు వండి డప్పు చెప్పులు ఊరేగింపులతో అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమాలు చిన్నారులు పోతరాజుల వేషధారణ అమ్మవారి శివశక్తుల అందర్నీ ఆకట్టుకున్నాయి.ఊరేగింపులో విద్యార్థుల నృత్యాలతో ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల కోసం నిరసనలకు సిద్ధం

**- కళాశాలల యాజమాన్య సంఘాలు**

**సూర్య కరీంనగర్ టౌన్**

రాష్ట్ర ప్రభుత్వం గత 3 సంవత్సరాలుగా ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులువిడుదల చేయకపోవడంతో కళాశాలలు నడపడానికి చాల ఇబ్బం దులు పడుతున్నామని ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల కోసం నిరసనలకు సిద్ధంగా వున్నామని కళాశాలల యాజమాన్య సంఘాలు ఒక ప్రకటనలో తెలిపారు.ఇదే విషయాన్ని శాంతి దీక్ష, ప్రజావాణి లో ఫిర్యాదు చేయడం, ఎంఎ ల్ఏ లకు వినతి పత్రాలు ఇవ్వడం, మంత్రులకు వినతి పత్రాలు ఇవ్వ డం, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని పలుమార్లు కలిసి వారి ద్వారా పలు విధాలుగాప్రభుత్వం దృష్టి కీ తీసుకెళ్లి యాజమాన్య సంఘాలతో ముఖ్యమంత్రి తో మీటింగ్ ఏర్పాటు చేయించాలని ఎన్ని సార్లు విన్నవిం చినా ప్రభుత్వం, ముఖ్యమంత్రి నుండి ఎలాంటి స్పందన లేకపోవడం, నిధులు విడుదల చేయక పోవడంతో పలుకార్యక్రమాల ద్వారా ప్రభుత్వానికి తమ నిరసన తెలియజేయాలని నిర్ణయించారు.అయినను నిధులు విడుదల చేయకపోతే ఆగస్టు మొదటి వారం లో కళాశాలల్లో నిరవధికంగా క్లాసులు బందు చేయాలని, ప్రస్తుతం డిగ్రీ పూర్తి చేసుకున్న విద్యార్థుల వద్ద ఫీజు లు వసూలు చేసుకోవాలని ఈ విషయం లో విద్యార్థులు ఇబ్బందులకు ప్రభు త్వమే బాధ్యత వహించాలని ఈ పరిస్థితికి ప్రభుత్వ వైఖరి కారణమని జూలై 25 తేదీన జరిగిన SUPMA Satavahana University Private Manag ement Association మీటింగ్ లో తీర్మానించారు. ఈ సమావేశం లో ప్రత్యేక ఆహ్వానితులు గా అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొజ్జ సూర్యనా రాయణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి యాదా రామకృష్ణ, అధ్యక్షులు వేంకటేశ్వర రావు, కార్యదర్శి శ్రీపాద నరేష్, శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని కళాశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైపల్యాలను ఎండగట్టాలి

**- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్లెం వాసుదేవారెడ్డి**

**సూర్య తిమ్మాపూర్**



రాష్ట్ర ప్రభుత్వం యొక్క వైపల్యాలను ఎండగట్టి ప్రజలకు తెలియజేయాలని బీజేపీ ప్రధాన కార్యదర్శి కళ్లెం వాసుదేవారెడ్డి బీజేపీ కార్యకర్తలకు సూచించారు.శనివారం కొత్తపల్లి గ్రామం లో నిర్వహించిన మండల పార్టీ కార్యవర్గ సమావేశం సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన వాసుదేవారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ ని బలోపేతం చేయాలని పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోగా 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన నాయకులను నీలదీయాలనీ తెలిపారు.అర్హత ఉండి రుణ మాఫీ కి దూరమైన రైతులను గుర్తించి వారికి న్యాయం జరిగేలా అండగా ఉండేలా కార్యక్రమాలను రూపొందించుకోవాలని సూచించారు.రాబోయే రోజుల్లో స్థానిక సంస్థ ల ఎన్నికల్లో అర్హత లను బట్టి పోటీ చేసి గెలవాలని పేర్కొన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యం లో కేంద్రం నుండి తెలంగాణ లోని గ్రామ పంచాయతీ లకు వస్తున్న నిధుల విషయంలో ప్రజలకు తెలపాలని తెలిపారు.గతం లో ఎంపీ గా ఉన్నటువంటి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు తెచ్చినా కూడా అప్పటి బిఆర్ఎస్, ఇప్పటి కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యతిరేక ప్రచారాలను తిప్పికొట్టాలని సూచించారు.అనంతరం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ జడ్పిటీసి ఎడ్ల జోగిరెడ్డి,కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో విద్యారంగానికి తక్కువ నిధులు

**సూర్య, హుజురాబాద్**



రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్ లో తక్కువ నిధులు కేటాయించిందని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోస్కుల అజయ్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ నాణ్యమైన విద్య అందించడం దేవుడెరుగని, కనీస విద్యను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగుల ఆశలు, ఆశయాల పైన కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్ళు చల్లిందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీఎంబర్స్ మెంట్, ఉపకార వేతనాలు రూ. 7వేల కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, సకాలంలో ఫీజులు రాక ఉన్నత విద్యకు అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. యూనివర్సిటీలను అభివృద్ధి చేస్తామని విద్యార్థులను మభ్యపెడుతూ ప్రభుత్వరంగ యూనివర్సిటీలను పూర్తిగా పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్పొరేట్ విద్యా వ్యవస్థలను ప్రోత్సహిస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్నా, యూనివర్సిటీలకు వైస్ ఛాన్సులర్లను నియమించలేని దుర్భాగ్యమైన పరిస్థితిలో ఉందని అన్నారు.

# వన మహోత్సవం కార్యక్రమములో మొక్కలు నాటిన ఆర్టీసీ అధికారులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమములో భాగంగా రవాణా, బి.సి. సంక్షేమ శాఖా పొన్నం ప్రభాకర్ ఆదేశానుసారం వన మహోత్సవ కార్యక్రమము నిర్వహించడం జరుగుచున్నది. అందులో భాగంగా శనివారం కరీంనగర్ – 2 డిపోలో రీజనల్ మేనేజర్ ఎన్. సుచరిత, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( మెకానికల్ ) కె. సత్యనారాయణ, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) ఎస్. భూపతి రెడ్డి, డిపో మేనేజర్, కరీంనగర్ – 2 వి. మల్లయ్య డిపోలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమములో డిపో సూపర్వైజర్లు తిరుపతి, విజయలక్ష్మి, వీరయ్య, నరహరి, సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్ట్రక్టర్, డిపో సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి ఈచ్ వన్ ప్లాంట్ వన్ పద్దతిలో ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకొని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అన్నారు.



# ట్రేడ్ ఎక్స్ పోకు వెళ్లిన జిల్లా ఫోటోగ్రాఫర్లు

**సూర్య కరీంనగర్ టౌన్**

ఫోటోగ్రాఫర్ల పండుగ ఫోటో ట్రేడ్ ఎక్స్ పో కు కరీంనగర్ జిల్లా పట్టణ ఫోటోగ్రఫీ కుటుంబ సభ్యులు బయలుదేరినారు.ఫొటో ట్రేడ్ ఎక్స్ పోకు కరీంనగర్ నుండి బయలుదేరిన వాహనశ్రేణిని కిమ్స్ కళాశాలల అధినేత పేర్యాల రవీందర్ రావు, రాష్ట్ర గౌరవ సలహాదారులు మహిమల కేదార్ రెడ్డి,జెండా ఊపి ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సిరి రవి, జిల్లా ప్రధానకార్యదర్శి తుమ్మ చందు,ఉపాధ్యక్షులు ఫోకస్ శ్రీను, పట్టణ ప్రధానకార్యదర్శి సాయి ప్రీతి, రమేష్,కోశాధికారి నైస్ రఫీ, మిట్ట రామ్ పటేల్ , మాటురి,రంజిత్ , రాజేష్ , రావి సురేష్, కటకం స్రవంతి, లక్ష్మీ పకిడే,హరీశ్,రాజేందర్,అశోక్, మధు,శ్రీనివాస్,నాగరాజు, రవి,అరుణ్,తదితర వంద మంది ఫోటోగ్రాఫర్లు బయలుదేరి వెళ్లారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య మల్యాల**



మండల కేంద్రానికిచెందిన బెక్కం లక్ష్మణ్ అనే యువకుడు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా శనివారం మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకులు గుడేటి రవితేజ సంతోష్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ.. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో షంశుద్దీన్ బండారి చందు సురేష్ శివ షారుఖ్ ఖాన్ అడవాల శ్రావణ్ గాండ్ల రఘు మోర శివ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

## - మెట్ పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ

**సూర్య మెట్‌పల్లి:-**

వర్షాలు నిర్విరామంగా కురుస్తున్నాయని, రానున్న నాలుగు రోజుల్లో భారీ వర్షాలు మరింత పడే అవకాశం ఉన్నందున పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెట్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రణవేని సుజాత సత్యనారాయణ కోరారు. మున్సిపల్, రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు అవసరమైన ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాతావరణ శాఖ అధికారులు ముందస్తు హెచ్చరికలు జారీచేసిన నేపథ్యంలో రానున్న మరో నాలుగు రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున, నిరంతర వర్షాల కారణంగా పట్టణంలో ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శివారు ప్రాంతాల్లో చెరువు కట్టలు తెగిపోకుండ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో అప్రమత్తంగా ఉండి శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి అందులో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ స్తంభాల వద్ద ప్రజలు దూరంగా ఉండాలని, కరెంటు షార్ట్ సర్క్యూట్ కారణంగా పశువులకు, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సరఫరాలో



అంతరాయం లేకుండా చూడాలని సూచించారు. వర్షాలు కురుస్తున్నందున దోమలు, వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ప్రతి శుక్రవారం డ్రైడేను నిర్వహించి పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పట్టణంలో తాగునీరు వర్షాల కారణంగా కలుషితం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. పైప్ లైన్ లీకేజీలు వెంటనే మరమ్మతులు చేయించాలన్నారు. ముఖ్యంగా ప్రజలు శిథిలావస్థలో ఉండి కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఉండేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని సూచించారు. పట్టణ ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని కోరారు.

# మైనర్ బాలికలపై అత్యాచారం కేసులో నిందితునికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష

## - మూడు కేసులు, ఒక్కో కేసుకు 20 సంవత్సరాలు శిక్ష విధించిన జిల్లా న్యాయమూర్తి నీలిమ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

మైనర్ బాలికల పై అత్యాచారం కేసులలో(మూడు) నిందితునికి ప్రతి కేసులో 20 సంవత్సరముల కఠిన కారాగార విధిస్తూ జిల్లా న్యాయమూర్తి నీలిమ తీర్పు ఇచ్చారు. కామాంధునికి జైలు శిక్ష పడడం లో కృషి చేసిన అధికారులను ఉమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డీజీ షికాగోయల్ అభినందించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గొల్లపల్లి మండలం దట్నూరు గ్రామానికి చెందిన కొడిమ్యాల హరికృష్ణ అలియాస్ హరీష్ గ్రామంలో కిరాణా దుకాణాన్ని నిర్వహిస్తుంటాడు. నిత్యవసర సరుకులు కొరకు దుకాణానికి ఒంటరిగా వచ్చే బాలికలను టార్గెట్ గా చేస్తాడు. బాలికలకు తన సెల్ ఫోన్ ఇచ్చి గేమ్స్ ఆడుకోమని చెప్పి వారిపై లైంగిక దాడి చేసేవాడు,బాలికలను బెదిరించి బైక్ పై ఎక్కించుకొని బహిరంగ ప్రదేశాలకు తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడేవాడు. ఈ విధంగా గ్రామంలోని ముగ్గురు బాలికలపై హరికృష్ణ లైంగిక దాడికి పాల్పడ్డాడని గ్రామానికి చెందిన ఒక వ్యక్తి హరికృష్ణ చేస్తున్న వికృతి చేష్టలను గమనించి బాలికల తల్లిదండ్రులకు సమాచారం అందించాడు. ముగ్గురు బాలికల తల్లులు 2022 ఏప్రిల్ 7వ తేదీన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోక్సో చట్టం కింద గొల్లపల్లి %ఆూ% అప్పటి ఎస్సై శ్రీధర్ రెడ్డి కేసు నమోదు చేయగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర్ జగిత్యాల డీఎస్పీ ప్రకాష్ కేసును విచారించడం జరిగింది. సాక్షులను విచారించిన న్యాయమూర్తి నీలిమ నిందితుని పై నేరం రుజువు కాగా నిందితుడికి ఒక్కొక్క కేసుకు 20 సంవత్సరాల చొప్పున కఠిన కారగార శిక్ష మరియు 5000/- జరిమాన, బాధిత బాలికలకు ఒక్కొక్కరికి 3 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని జిల్లా న్యాయమూర్తి నీలిమ తీర్పునిచ్చారు. పై కేసులలో బాధిత బాలికలకు న్యాయం చేయడంలో నిందితునికి శిక్ష పడడంలో కృషి చేసిన అధికారులు డీఎస్పీ ప్రకాష్, సీ.ఐ కోటేశ్వర్, ఎస్.ఐ శ్రీధర్ రెడ్డి, పీపీ %ఏ%. బాల త్రిపుర సుందరి , భరోసా సెంటర్ లీగల్ ఆఫీసర్ తేజ, కోర్ట్ కానిస్టేబుల్ శ్రీధర్, %జమీ% టీంను హైదరాబాద్ లో ఉమెన్స్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డీజీ షిఖా గోయల్ అభినందించి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో %ణ×+% రెమా రాజేశ్వరి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

## - జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

**సూర్య జగిత్యాల**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని, అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అధికా రులకు సూచించారు. శనివారం జగిత్యాల లోని కొత్త వాడ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పథకం కింద జరుగుతున్న పనులను మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడు తూ. ఇటీవల కాలంలో ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ఇప్పటికే గుర్తించామని, దానికనుగుణంగా నిధులు కేటాయించామని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ శరన్ తేజ, పాఠశాల ఉపాధ్యాయులు, నాయకులు కూతురు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# బోనమెత్తిన జువ్వాడి

**సూర్య -కోరుట్ల**

ఆషాడ మాసం సందర్భంగాకోరుట్ల పట్టణం లోని శ్రీ శివమార్కండేయ కోటి నవదుర్గ దేవాలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు బోనం ఎత్తి ఊరేగింపుగా వెళ్లిఅమ్మవారికి మొక్కులు చెల్లించి అమ్మవారికి బోనాన్ని నైవేద్యంగా సమర్పించారు. అనంతరం పద్మ శాలి సంగసభ్యులు కలిసి నరసింగరావును శాలువాతో సత్కరించడం జరిగి ంది. ఈకార్యక్రమంలో కోరుట్ల టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత కౌన్సిలర్లు ఎంబెరి నాగభూషణం ,అడేపు కమల మధు,జిందం లక్ష్మీనారాయణ , కార్యదర్శి మేకల నరసయ్య, సహాయ కార్యదర్శి ఎంభేరి సత్యనారాయణ,నాయకులు అన్నం అనిల్,కాటుకం దివాకర్,ముల్క ప్రసాద్, సంఘ నాయకులు గాజెంగి లక్ష్మీ పతి, సిరిపురం గంగాధర్, ఎక్కల్ దేవి గంగాధర్, జిల్లా ధనుంజయ్, వంగరి గణేష్, కటకం నారాయణ, రుద్ర శ్రీనివాస్ సుజాత ,కటుకం జగదీశ్వర్,గుంటుక ప్రసాద్లుపాల్గొన్నారు.

# నేడు జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఎన్నికలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఎన్నికలు ఆదివారం జరగనున్నాయి. జిల్లా కేంద్రంలోని వాణి నగర్ భారత్ కాన్సెప్ట్ పాఠశాలలో నిర్వహించే ఈ ఎన్నికల్లో 400 మంది సభ్యులు నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఎన్నుకోనున్నారు. జిల్లా అధ్యక్ష పదవి కోసం రంగు శ్రీనివాస్, సొప్పరి రాజయ్యలు పోటీపడుతుండగా ప్రధాన కార్యదర్శి పదవి కోసం వీరభత్తిని గంగాధర్, ఎండి జమాల్ లు పోటీపడుతున్నారు. మిగతా కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు పోలింగ్,సాయంత్రం 4 గంటలకు కౌంటింగ్ జరుగుతుందని ఎన్నికల నిర్వహకులు తెలిపారు.



# గ్రామదేవతలకు బోన మెత్తిన విశ్వశాంతి విద్యార్థులు.

## - అలరించిన విద్యార్థుల సాంప్రదాయ ప్రదర్శనలు.

**సూర్య,రాయికల్**

డప్పు చప్పుల మధ్య.. జమిడిక మోతల నడుమ, పోతరాజుల విన్యా సాలతో.. గ్రామదేవతల అవతా రంలో ఆద్యాంతం అబ్బురపరిచే ప్రదర్శ నతో,పల్లె వాతావరణం ను ప్రతిబింబించేలా విద్యార్థులు ప్రదర్శించిన "బోనాల మహోత్సవం" రాయికల్ పట్టణంలోని "విశ్వశాంతి ఉన్నత" పాఠశాలలో శనివారం కన్నుల పండుగగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ లలిత మాట్లాడుతూ బోనం అంటే భోజనం అని అర్థం అని,ఆ భోజనాన్ని ఆషాఢమాసంలో గ్రామ దేవత అమ్మవారికి నైవేద్యంగా పెట్టడం ఆచారంగా వస్తున్న సంప్రదాయం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పట్ల బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తే చర్యలు ...

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య మెట్‌పల్లి:-**



విద్యార్థుల పట్ల బాధ్యతారహిత్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటా మని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అధికారులను హెచ్చరించారు. శనివారం మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాలను కలెక్టర్ పరిశీలిం చారు. శుక్రవారం పాఠశాలలో జరిగిన ఘటనపై ఆయన విద్యార్థులను సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అస్వస్థతపై సమగ్ర విచారణ జరిపించాలని అధికారులను ఆదేశించారు. జరిగిన ఘటనపై పూర్తి నివేదికను వెంటనే సమర్పించాలని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థి తిపై అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని తరగతి గదులకు కిటికీలు లేకపోవడం, పారిశుద్యం సరిగా లేక పోవడం మరుగుదొడ్ల నిర్వహణ అస్తవ్య స్తంగా ఉండడంతో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జరిగిన ఘటనపై విచారణ చేసి, ఆరోపణలు ఎదుర్కొంటున్న గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాధ్యతరాహిత్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

**సూర్య జగిత్యాల**



తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకు వెళ్లాల్సి వస్తుందని జగిత్యాల డివిజన్ ఆర్డీవో కార్యా లయ పరిపాలనాధికారి తఫజుల్ హుస్సే న్ హెచ్చరించారు. జగిత్యాల ఆర్డీవో, వయోవృద్ధుల సంరక్షణ చట్టం ట్రిబ్యునల్ చైర్మన్ మధుసూదన్ ఆదేశాల మేరకు శనివారం ఆర్డీవో కార్యాలయంలో తల్లిదండ్రులను పోషించకుండా నిరాదరణ కు గురిచేస్తున్న కుమారులకు, కోడళ్లకు, మనుమలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన తీట్ల రాజారాం,జగిత్యాల పట్టణానికి చెందిన తుదిగేని గంగు,భూపతి గంగవ్వలు వయోవృద్ధుల,తల్లిదండ్రుల సంరక్షణ,పోషణ చట్టం కింద తమకు న్యాయం చేయాలని జగిత్యాల ఆర్డీవో,ట్రిబ్యునల్ చైర్మన్ కు ఫిర్యాదులు చేశారు.వారి కుమారులు, కోడళ్లకూ, మనుమలకు చట్టంపై అవగాహన కల్పించి కౌన్సెలింగ్ ఇచ్చారు.తల్లిదండ్రులను పోషించని వారికి,ట్రిబ్యునల్ చైర్మన్ అయిన ఆర్డీవో ఇచ్చిన తీర్పును పాటించని వారికి,నోటీసులు జారీ చేసినా హాజరు కాని వారికి 6 నెలలకు పైగా జైలు శిక్ష తో పాటు జరిమానా విధించే విధంగా చట్టపర చర్యలు0టాయన్నారు. సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ట్రిబ్యునల్ సహాయకులు పద్మజ,ఫీల్డ్ అసిస్టెంట్ కొండయ్య,సీనియర్ సిటీజేన్స్ జిల్లా కమిటీ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం,వెల్మల ప్రకాష్ రావు తదితరులున్నారు పాల్గొన్నారు.

# డిప్లమా కోర్సులో నేర్చుకున్న పరిజ్ఞానం రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలి.

**- కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

డిప్లమా కోర్సులో నేర్చుకున్న పరిజ్ఞానం రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం దేశీ శిక్షణలో భాగంగా డిప్లోమా కోర్సు పూర్తి చేసుకున్న వ్యవసాయ విత్తన డీలర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 48 వారాల పాటు శిక్షణ పూర్తి చేసుకుని డిప్లమా పట్టపొందిన డీలర్లు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. డిప్లమో కోర్సులు మనం నేర్చుకున్న పరిజ్ఞానాన్ని రైతులకు ఉపయోగపడే విధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. 2022-23 సంవత్సరం జిల్లాలో 2 బ్యాచ్ లలో మొత్తం 80 మంది ఇన్పుట్ డీలర్లకు శిక్షణ ప్రారంభించామని, వీరికి 40 వారాలపాటు ప్రత్యేక తరగతులు, 8 వారాలు క్షేత్రస్థాయి సందర్శన ద్వారా శిక్షణ అందించి మార్చి 25 నుంచి మార్చి 28 వరకు తుది పరీక్షలు నిర్వహించి వారికి వచ్చిన మార్కుల ఆధారంగా గోల్డ్ సిల్వర్ బ్రాంచ్ సర్టిఫికెట్లు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ డీలర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లాన్ అధికారిగా శ్రీహరి

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి పురపాలక సంఘం కార్యలయ టౌన్ ప్లాన్ అధికారిగా శ్రీహరి , టౌన్ ప్లానింగ్ సూపర్ వైజర్ గా వినయ్ లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మర్యాద పూర్వకంగా చైర్ పర్సన్ డా,,దాసరి మమత రెడ్డి ని కలిశారు.

## ట్రినిటీ లో ఘనంగా బోనాల జాతర

**సూర్య-పెద్దపల్లి టౌన్**



ట్రినిటీ డిగ్రీ, పీజీ కాలేజ్ లో బోనాల జాతర ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టి పడేలా , ఆషాడ మాసం లో జరుపుకొనే పండుగను , కళాశాలలో విద్యార్థులు భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు .విద్యార్థులు బోనం చేసుకొని వచ్చి , బొన్నాం విశిష్టతని, ఆచారాలను ,పండుగకు గల శాస్త్రీయ కోణాన్ని చర్చించడం జరిగింది .ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ రాజు , వైస్ ప్రిన్సిపాల్ నీతా రెడ్డి ,అధ్యాపకులు సరితా , గీతా , రజిత ,సరితా ఎం మరియు స్వాతి పాల్గొన్నారు .

## తైబాజార్ నిధులు కేటాయించేలా తీర్మానం చేయాలి.

**- రూ.8 కోట్ల నిధుల కోసం ఎమ్మెల్యేకు లేఖ ఇవ్వాలి.**

**- 8వ వార్డు కౌన్సిలర్ భాగ్యలక్ష్మి వినతి.**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పెద్దపల్లి మున్సిపల్ ఆద్వర్యంలో టెండర్ ద్వారా నిర్వహించిన తై బజార్ వసూళ్లను నిలుపుదల చేసినందున రూ. 8 కోట్ల నిధులను విడుదల చేయాలని కోరుతూ తీర్మానం చేసి లేఖను స్థానిక ఎమ్మెల్యేకు అందించాలని 8వ వార్డు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి కోరారు. ఈమేరకు శనివారం చైర్ పర్సన్ మమత రెడ్డి, కమిషనర్ వెంకటేష్ లకు వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే విజయ రమణారావు అభిప్రాయం మేరకు తైబజార్ వసూళ్లను నిలుపుదల చేసినందున మున్సిపల్ ఆదాయం కోల్పోయిందని, పట్టణంలో పలు అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిందని వివరించారు. తైబజార్ ద్వారా సమకూరే రూ. 8 కోట్ల నిధులు మున్సిపల్ కు కేటేయించేలా ఎమ్మెల్యేను కోరాలని వినతిలో కోరారు. సాధారణ సమావేశంలో తీర్మానం చేసి, తీర్మానంతో కూడిన లేఖను ఎమ్మెల్యేకు అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ సద్వినియోగం చేసుకోండి

**-ఆర్జీ-3 సేవా అధ్యక్షురాలు అలివేణి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సేవా సమితి ద్వారా వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సులలో నిరుద్యోగ మహిళలకు ఇస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సేవా అధ్యక్షురాలు నరేంద్ర.అలివేణి సుధాకర రావు అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీ, జూలపల్లి, రత్నాపూర్, కలవచర్ల, లద్నాపూర్ గ్రామాల్లో నిర్వహించినటువంటి టైలరింగ్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, జ్యూట్ బ్యాగ్స్ తయారీ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు తెలంగాణ ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయం,హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శనివారం స్థానిక కమ్యూనిటీ హాల్ నందు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇట్టి పరీక్షలను ఆర్జీ-3 సేవా అధ్యక్షురాలు అలివేణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ద్వారా వివిధ విభాగాలలో నిర్వహించిన ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు హాజరైన వారు శిక్షణకే పరిమితం కాకుండా రోజూ సాధన చేసి ప్రస్తుతం ఉన్న మార్కెట్ లో పోటీ పడే విధంగా మరింత నైపుణ్యాన్ని సంపాదించాలన్నారు. అంతేకాకుండా కొంతమంది ఒక యూనిట్ గా ఏర్పడి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు తయారు చేసి ఆర్థికంగా బలపడాలన్నారు. భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో పాటు పరిసర గ్రామాల నిరుద్యోగ యువత కోసం ఎన్నో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ గుర్రం శ్రీహరి, హైదరాబాద్ విభాగం సింగరేణి సేవా సమితి కో-ఆర్డినేటర్ డి.ఎస్.శివకుమార్, ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతినిధి నరేష్, సేవా కార్యదర్శి కె.మల్లీశ్వరి తో పాటు పర్సనల్ విభాగం సిబ్బంది రాంశెట్టి. లక్ష్మణ్, రాయమల్లు, కారుపాకుల.సుధాకర్, ఇతర సేవా సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదం ఉనికి లేకుండా చేసే పనిలో భారతసైన్యం

**-టెర్రరిజాన్ని పెంచిపోషించిన కాంగ్రెస్.. -అమరవీరులకు బిజెపి ఘన నివాళి..**

**సూర్య-పెద్దపల్లి టౌన్**



అరవైయేళ్ళ పాటు పరిపాలన సాగించిన కాంగ్రెస్ పార్టీ సంతుష్టీకరణ విధానాల వల్లే దేశంలో ఉగ్రవాదం వేర్లు బలపడ్డాయని భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్ అన్నారు. కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా పెద్దపల్లి జిల్లా మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు మేకల విజయ్ కుమారుతో కలిసి జెండా చౌరస్తాలో కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన సైనికులకు కొవ్వత్తులతో ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ, 25యేళ్ళ క్రితం దేశ రక్షణలో భాగంగా పాకిస్తానుతో జరిగిన యుద్ధంలో 527మంది సైనికుల ప్రాణత్యాగాల ఫలితంగా ఈనాడు దేశం సుభిక్షంగా వెలుగొందు తోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాజం మహంతకృష్ణా, గుడ్ల సతీష్, పోల్సాని సంపత్ రావు, వేల్పుల రమేష్, బొడ్డుపల్లి అంజి, పిట్ట భాస్కర్, వినయ్, గాదాసి సతీష్, చంద సతీష్, నక్క శ్రీనివాస్, ఆనంద్ రావు, మీసాల సత్యనారాయణ, హిందూ వాహిని సాయి, శ్రీనివాస్ యాదవ్, సోడా బాబు, మోషన్ పల్లి శ్రీధర్, సొల్లూరి మణి కంఠ, మహేందర్, పోగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 27 లక్షల మొక్కల పెంపకం

**-ప్రతి మొక్కను సంరక్షించాలి**

**-డీ.ఆర్.డి. ఓ రవీందర్ రాథోడ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లాలో ఈ వర్షాకాలంలో 27 లక్షల మొక్కల పెంపకం జరుగుతుందని పెద్దపల్లి జిల్లా రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డీఆర్డీఓ) రవీందర్ రాథోడ్ అన్నారు. శనివారం పెద్దపల్లి-మంథని ప్రధాన రహదారిలోని కల్వచెర్ల ఆర్ అండ్ బి రోడ్డుకు ఇరుపక్కల నాటుతున్న మొక్కలను ఆయన పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆధ్వర్యంలో మొక్కల పెంపకం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో అన్ని పట్టణాలు, గ్రామ పంచాయతీలలో ఎవెన్యూ, కమ్యూనిటీ, హార్టికల్చర్ ఇతర మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఇప్పటికే 80 శాతం మొక్కలు పెట్టడం జరిగిందన్నారు. ప్రతి మొక్కను కాపాడవలసిన బాధ్యత ఆయా మండల, గ్రామ అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించిందని, దీనిలో భాగంగా వన మహోత్సవం నిర్వహిస్తుందని తెలిపారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పన్నారు. రోడ్ల పక్కన ఎవెన్యూ ప్లాంటేషన్ పర్యవేక్షణ కొరకు ప్రత్యేక అధికారులను నియమించామని తెలిపారు. ప్రతి మొక్క చుట్టూ కంచేతో మంచిగా నాటాలని కోరారు. పశువులు మేయకుండా కంచె ఏర్పాటు చేయాలన్నారు. పెద్ద మొక్కలను మాత్రమే నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ బీ. శైలజ రాణి, ఎవెన్యూ ప్లాంటేషన్ అధికారులు గట్టయ్య, మధుకర్,కోటేష్, ఇంచార్జి ఏపీఓ రాంపల్లి లక్షణ్, టెక్నికల్ అసిస్టెంట్లు మల్క అఖిల, లింగాల.సుప్రియ,సి.ఓ కొండ.సత్యం,ఫీల్డ్ అసిస్టెంట్ పేరవేన. కొమురయ్య పాల్గొన్నారు.



## మదర్ థెరిసా కళాశాలలో కొత్త కోర్సులకు అనుమతి...

**- కలెక్టర్ చేతుల మీదుగా బ్రోచర్ ఆవిష్కరణ**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలకు బీటెక్ బయోటెక్నాలజీ, ఫార్మాట్యూటికల్ ఇంజనీరింగ్ కోర్సులకు తెలంగాణ రాష్ట్ర ప్రభ ుత్వం నుండి అనుమతి లభించింది. మథర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల నూతన కోర్సుల బ్రోచర్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా ఆవిష్కరించారు. తెలంగాణలో ఈ కోర్సులకు అనుమతి పొందిన ఏకైక కళాశాల తమదని కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్ డైరెక్టర్ ఎడవల్లి నవి కళాశాల చైర్మన్ ఎడవల్లి నవీన్ కుమార్ డైరెక్టర్ ఎడవల్లి నవతలు తెలిపారు తను తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంబంధిత శాఖలకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో బయోటెక్నాలజీ , ఫార్మాక్యుటికల్ ఇంజనీరింగ్ రంగంలో బహుళ అవ కాశాలు ఉంటాయని తెలిపారు .ఎంసెట్ రెండవ విడత కౌన్సిలింగ్లో విద్యార్థులు ఈ సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్య్ర కమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ అకౌంటెంట్ ఆఫీసర్ పవన్ కుమార్ విభాగ అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవ ఆత్మీయ సన్మానాన్ని విజయవంతం చేయండి

**సూర్య మంథని**



సామాజిక సేవలో 50 వసంతాలు పూర్తి చేసుకున్న విద్యార్థి యువత అధ్యక్షులు కొండెల మారుతికి స్వర్ణోత్సవ ఆత్మీయ సన్మానం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహణ కమిటీ సభ్యులు చంద్రుపట్ల సుధాకర్ రెడ్డి, రామడుగు మారుతిలు తెలిపారు. శనివారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజా క్షేత్రంలో 2600 సామాజిక సేవా కార్యక్రమాలు చేసి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సామాజిక సేవా తత్పరుడు కొండేల మారుతికి ఆగస్టు 3న మంథని ఫ్రెండ్స్ క్లబ్ లో జరిగే స్వర్ణోత్సవ ఆత్మీయ సన్మాన కార్యక్రమం పోస్టర్ ను వారు ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి కొండేల మారుతి అభి మానులు, సామాజిక వక్తలు రాజకీయాలకు అతీతంగా నాయకులు, ప్రజ లు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవల సిందిగా వారు కోరారు. ఈ విలేక రుల సమావేశంలో కార్యక్రమ నిర్వహణ కమిటీ సభ్య లు బోగోజు శ్రీనివాస్, యండి షరీపోద్దిన్, తాటి బుచ్చయ్య గౌడ్, గాయకుడు సర్వ చిన్నబాబు పాల్గొ న్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికీ గాయాలు .

**సూర్య ఓదెల**

ఓదెల మండలం పోత్కపల్లి గ్రామాల్లో వేగంగా వస్తున్న కారు బైక్ ను ఢీకొనడంతో బైక్ పై ఉన్న దానవేణి కుమార్ ఆయన కుమారుడు అర్జున్ సాయి కి తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 సిబ్బందికి సమాచారం అందించడంతో వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించి చికిత్స అంది స్తున్నారు. బైక్, కారు పోలీస్ స్టేషన్ కు తరలించి న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నూతనంగా నిర్మించిన డబుల్ రోడ్డు కావడంతో వాహనదారులు వేగంగా రావడం జరుగు తుందని రోడ్డుకు ఎలాంటి ప్రమాద హెచ్చరికలు లేకపోవడం తో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని , ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ హామీలను నెరవేర్చాలి

**సూర్య, వీణవంక**

ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రతి ఒక్కటి నెరవేర్చాలని బిజెపి మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి అన్నారు. వీణవంక మండలంలోని స్థానిక లక్ష్మీ గణపతి ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి అధ్యక్షతన మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు రంగు భాస్కరాచారి హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి బీసీ డిక్లరేషన్, 6 గ్యారంటీలు, అలాగే రైతుకు ఏకకాలంలో రుణమాఫీ వెంటనే చేయాలని, దళిత బంధు రాని అర్హులందరికీ వెంటనే ఇవ్వాలని అన్నారు. పలు సమస్యలను



రాజకీయ తీర్మానం ద్వారా ప్రవేశపెట్టారు. ఆ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల శాఖ ద్వారా డిమాండ్ చేశారు. వర్షాకాలం దృశ్య అంతర్గత డ్రైనేజీలను, అంటువ్యాధులు రాకుండా తగు చర్యలు తీసుకోగలరని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పుప్పాల రఘు, ముదిగంటి విద్యాసాగర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహరాజు, అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ వినోద్, మండల ఉపాధ్యక్షులు రవి, భాస్కర్, ఓబిసి మోర్చా అధ్యక్షులు ఎల్లా గౌడ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజు, సీనియర్ నాయకులు పెద్ది మల్లారెడ్డి, తాజా, మాజీ ప్రజాప్రతినిధులు సురేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, విజయ్ కుమార్ రెడ్డి, గాజుల సమ్మయ్య, సింగిల్ విండో డైరెక్టర్ కొలిపాక తిరుమల్, నాయకులు బోదాసు రాజయ్య, బూత్ అధ్యక్షులు అశోక్, కుమార్, శ్రీనివాస్, సంతోష్, రాకేష్, అజయ్, సాయి, అశోక్ రెడ్డి, రమేష్, యువ నాయకులు నవీన్, హరీష్, రాజు, శ్రీను, మాజీ వార్డు సభ్యులు మంతెన శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గ్లాసులు, పుస్తకాల పంపిణీ

**సూర్య, వీణవంక**



శనివారం వీణవంక మండలం చల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో మామిడాలపల్లి గ్రామానికి చెందిన రామోజీ చంద్రమౌళి సహకారంతో పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు 250 స్టీల్ గ్లాసులు రాగులు జావ త్రాగేందుకు అందించారు. దరిపెల్లి మురళి పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీణవంక ఎస్ఐ తిరుపతి హాజరై విద్యార్థులకు గ్లాసుల పంపిణీ చేశారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే చెడు అలవాట్లకు పాల్పడవద్దని గంజాయి, డ్రగ్స్, మద్యం, మత్తుమందు, సెల్ ఫోన్, మైనర్ పిల్లలు డ్రైవింగ్ చేయవద్దని, ర్యాగింగ్ కు పాల్పడవద్దని, సైబర్ నేరాలు, షీ టీం, పేకాట, వివిధ అంశాల పైన అవగాహన కల్పించారు. విద్యార్థులు సన్మార్గంలో నడిచి సమాజానికి మంచి చేయాలని, తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు మంచి పేరు తేవాలని తెలియజేశారు. విద్యార్థులకు గ్లాసులు అందజేసిన దాత రామోజీ చంద్రమౌళి మాట్లాడుతూ ఈ పాఠశాలలోనే కాకుండా మండలంలోని ఏ పాఠశాలలో ఏ అవసరం వచ్చినా తమ వంతుగా సహకారం అందజేస్తానని తెలిపారు. గణేష్ కళాబృందం మల్లారెడ్డిపల్లి కళాకారులు గోనెల పెద్దులు, గోనెల సమ్మన్న, ముద్దసాని శ్రీనివాస్, పూదరి రమేష్, కొలిపాక రామస్వామి, గంధం ప్రశాంత్, బండారి సందీప్, గంధం సుమన్, దూలం సురేష్, దరిపెల్లి మురళి, పూదరి రాజేష్, డప్పు మధు, ఓంకార్ లు తమ ఆట,పాటలతో విద్యార్థులను చైతన్యపరిచారు.

ఈ కార్యక్రమంలో హుజురాబాద్ డివిజన్ సాంస్కృతిక సంస్థల కళాకారుల సమైక్య అధ్యక్షులు చల్లూరు మాజీ ఎంపిటిసి తాండ్ర శంకర్, వీణవంక మండల అధ్యక్షులు గడ్డం నారాయణ, గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి, ప్రధాన కార్యదర్శి, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, కవి, గాయకులు గోనెల సమ్మన్న ముదిరాజ్, గణేష్ కళాబృందం అధ్యక్షులు గోనెల పెద్దులు, కళాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. సంపత్ కుమార్ చారి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రవీణ్, సుధీర్, రామస్వామి, మీరా, సునీత, సరిత, రమాదేవి, త్రివేణి, వాగ్దేవి, రజని, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలకు బ్యాండ్ వితరణ

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన చేకూటి మహేష్ యాదవ్ –మౌనిక దంపతులు శనివారం బ్యాండు వితరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడానికి మేము అందరం ముందు వరుసలో ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంపీఆ ర్ .అజయ్ కుమార్ ,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ పాతూరి రజిత , పాఠశాల ఉపాధ్యాయులు సతీష్, శివ రామ కిరణ్, శిరీష, స్వప్న గార్లు, కోపరేటీవ్ మెంబర్ పాతూరి బాలరెడ్డి, యూత్ సబ్యులు అక్కపెల్లి నాగరాజు, ఉప్పుల అరుణ్, అనుప వెంకటేష్, జక్కు నారాయణ, అలకుంట కుమార్, సోమారపు మధు, పోతుల జనార్ధన్, బంటు శివ కుమార్, కందుకుల దస్తగిరితదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- గోదావరి ముంపు ప్రాంతాలను సందర్శించిన జిల్లా ఎస్పి**

**సూర్య,రాయికల్**



జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచు కొని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. రాయికల్ మండలంలోని గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్న జగన్నాథపూర్ నాయకపోడు గ్రామం,బోర్నపల్లి బ్రిడ్జి, గ్రామాలను సందర్శించి, ముంపుకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.గోదావరి నది మరియు కడెం ప్రాజెక్ట్ గేట్లు ఎత్తినప్పుడు పోలీస్ శాఖ తరుపున ఎల్లపుడు అప్రమత్తంగా ఉంటామ ని,గ్రామస్థుల రక్షణకు తగు జాగ్రత్తలు తీసుకుంటామని గ్రామస్థులకు భరోసా కల్పించారు.భారీ వర్షాల వల్ల ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్ధంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం,వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలను చైతన్య పర్చాలని సూచించారు. ప్రజలు కూడా వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదు లు,కాలువలు,కుంటలు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. వీరి వెంట డీఎస్పీ రఘు చందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, రూరల్ సీఐ కృష్ణారెడ్డి,రాయికల్ ఎస్సై అశోక్ ఉన్నారు.

## గొల్ల కురుమలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**సూర్య, వీణవంక**

గొల్ల కురుమల సంక్షేమానికి బడ్జెట్ లో నిధులు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం గొర్రెల పెంపకం దారులకు, గొల్ల కురుమలకు మొండి చేయి చూపించిందని గొర్రెల, మేకల పెంపకదాల సంఘం (జిఎంపిఎస్) జిల్లా సహాయ కార్యదర్శి పిల్లి రవి యాదవ్ ఆవేదన వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 2.90 కోట్ల రాష్ట్ర బడ్జెట్ లో గొల్ల కురుమలు గొర్రెల పెంపకం దారులకు నయా పైస నిధులు కేటాయించలేదని విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో హామీ ఇచ్చి ఆరు నెలలు గడిచిన పంపిణీ ప్రారంభించకపోవడం హేయమని అన్నారు. యాదవ కార్పొరేషన్ కు రూ. 50 కోట్లు కేటాయించినట్లు చూపెడుతున్నప్పటికీ ఆ నిధులు ఎలా ఖర్చు చేస్తారో వివరణ లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపులకు సవరణ చేసి గొల్ల కురుమల సంక్షేమానికి, పశుసంవర్ధక శాఖకు సరిపడ నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## చెత్త తొలగించిన తాజా మాజీ సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని కమాన్ మండలం సిద్ది పల్లె తాజా మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్ తొలగించారు. కమాన్ పూర్ చెరువు నుండి అలుగు ద్వారా సిద్ధిపల్లె రోడం కు భారీ వరద రావడంతో అందులో చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో తాజా మాజీ సర్పంచ్ స్వయంగా రోడ్డంలోకి దిగి చెత్తను పూర్తిస్థాయిలో తొలగించారు. చెత్త ఉండడంతో రోడ్డంపై నుంచి నీరు పై నుంచి వెళ్లే అవకాశాలు ఉండటంతో ఆ దారి గుండా వెళ్లే వారికి ఇబ్బందులు గురయ్యా సూచనలు ఉండటంతో తాజా మాజీ సర్పంచ్ శంకర్ స్వయంగా దిగడంతో చెత్త తొలగించడం తో పలువురు అభినందించారు.

## కులాల జన గణన సమితి కన్వీనర్ గా రవీందర్

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ రాష్ట్ర కులాల జనగణన సమితి హుజురాబాద్ కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు సామాజిక జేఏసీ చైర్మన్, రిటైర్డ్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ తెలిపారు. కో కన్వీనర్లుగా పులి జగన్నాథం, భీమోజు సదానందం, పెట్టాం కుమారస్వామి, సాదుల రవీందర్, సందెల వెంకటేశ్వర్లు, కేశవులు, బుచ్చన్న, టీఎస్ సింగ్, పాలపెల్లి అమరేందర్ గౌడ్, పులిపాక సారయ్యలను ఎన్నుకున్నట్లు అని తెలిపారు.

## మొరాయిస్తున్న మినీ బస్సులు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ ఆర్టీసీ బస్ డిపోలో ఉన్న హుజురాబాద్ - జమ్మికుంట, పరకాల రూట్లలో తిరుగుతున్న మినీ, పల్లె వెలుగు బస్సులు తరచూ రిపేర్లకు వస్తు మొరాయిస్తున్నాయి. హుజురాబాద్ బస్ డిపోకు ముఖ్య ఆదాయ మార్గమైన జమ్మికుంట - హుజురాబాద్ రూట్ లో మినీ పల్లె వెలుగు బస్సులను డిపో అధికారులు తిప్పుతుంటారు. మొత్తం మినీ బస్సులు 11 డిపోలో ఉన్నాయి. టాటా బస్సులు కొత్తలో బాగున్నప్పటికీ తర్వాత అధికంగా రిపేర్లకు వస్తూ ఎప్పుడు.... ఎక్కడ ఏ బస్సు ఆగుతుందో తెలియని పరిస్థితి దాపురించింది. 30 కెపాసిటీ ఉన్న ఆ బస్సులో రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో 50 మందికి పైగా ప్రయాణిస్తారు. బస్సులు కూడా పాతవి కావడంతో ఎప్పుడు రిపేర్లకు వస్తున్నాయి. జమ్మికుంట రోడ్ లో ఆ బస్సు వెళుతుంటే అది ఎక్కడ ఆగుతుందో తెలియని పరిస్థితి డ్రైవర్ కు నెలకొంది. శనివారం చెల్పూర్ సమీపంలో మినీ బస్సు ఆగిపోతే డిపో నుండి మెకానికులు వెళ్లి రిపేర్ చేసి పంపారు. ఇది సర్వసాధారణం అయింది. ఎప్పుడు ఎక్కడ ఆగుతుందో తెలియని పరిస్థితి ఉండడంతో ప్రయాణికులు సైతం మినీ బస్సులో ప్రయాణించాలంటే భయపడుతున్నారు. డిపోకు ఆదాయాన్ని కల్పించే ఈ రోడ్డులో కొత్త బస్సులు వేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. అత్యవసర పని మీద ఈ బస్సు ఎక్కి వెళ్లాలంటే బస్సు రిపేరుకెప్పుడొస్తుందో తెలియదని ప్రయాణికులు వాపోతున్నారు. ఆర్టీసీ ఉన్నతాధికారులు సైతం కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్త బస్సులను కేటాయించాలని, ప్రయాణికుల కష్టాలను తీర్చాలని కోరుతున్నారు.

## కందికట్కూర్, జంగంరెడ్డి స్కూల్లో బోనాల పండుగ వేడుకలు.

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని కందికట్కూరు, జంగంరెడ్డి పల్లే గ్రామాల్లోని ప్రభు త్వ ప్రాథమిక పాఠశాలల్లో ఆశాడ మాసం పురస్కరించుకొని శనిారం బోనాలను చేసి పండుగ ఉత్సవాలను ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారా యణ, సతీష్ ల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఉపాధ్యాయులు, విద్యా ర్థులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి పోచమ్మతల్లీకి బోనం సమర్పిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఆషాడ మాసంలొ ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఆర్థికా భివృద్ధి సాధించాలని ఆ తల్లిని వేడుకుంట ా బోనాల్లోని నైవేద్యం సమర్పించారు. జంగంరెడ్డి పల్లే లో విద్యార్థులు పోతారాజుల విన్యాసాలు ఎంతగానో ఆకట్టు కున్నాయి. పాఠశాలల్లో సాంస్క ృతిక కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విదా ్యర్థులు వున్నారు.

## సమగ్ర కుల గణన సాధన యాత్ర ముగింపు సభను విజయవంతం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రెవెన్యూ గార్డెన్ లో ఈ నెల 31న నిర్వహించే సమగ్ర కుల గణన సాధన యాత్ర ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హాజరు కానున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన, కామారెడ్డి సభలో బీసీ డిక్లరే షన్ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల కుల గణన కోసం కోసం 150 కోట్లు మంజూరు చేసి జీవో విడుదల చేసిన ఇంకా కమిషన్ వేయలేదని పేర్కొన్నారు. ఇంతలోనే స్థానిక సంస్థలకు ఎన్ని కలు నిర్వహించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతానికి తగ్గకుండా బీసీ రిజర్వేషన్ అమలు చేయాలని డిమా ండ్ చేశారు. బీసీ కులగణనను చేస్తే బీసీలు రాజకీయాలను శాసిస్తారని అందుకే బీసీ కులగణన చేయడం లేదనే అనుమానం వ్యక్తం చేశారు. బీసీ జనాభా దామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు తప్పకుండా కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## దివ్యాంగులపై స్మిత సబర్వాల్ వ్యాఖ్యలు సరికావు

**సూర్య, హుజురాబాద్**

దివ్యాంగుల విషయంలో ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ వ్యాఖ్యలు సరికావని ఎన్.హెచ్.ఆర్.సి సభ్యులు మోటం రాంకుమార్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు సివిల్ సర్వీస్ లో రిజర్వేషన్లు అవసరం లేదని చెప్పడం భావ్యం కాదని, వారి శక్తిని తక్కువ అంచనా వేయడం తగదని అన్నారు. ఇప్పటికైనా ఆమె తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు.

# అవ్వతాతకు ఉత్తరం రాద్దాం రండి..వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**

తెలంగాణలో బడి పిల్లల రచన విప్లవము గత పది సంవత్సరాలుగా విస్తృతంగా సాగుతుందని దీనిలో భాగంగానే ఉత్తరం విలువ నేటి పిల్లలకు తెలిపేందుకు అవ్వతాతకు ఉత్తరం రాద్దాం రండి కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎల్.శారద ఆధ్వర్యంలో గోడ పోస్టర్ ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ ఈ పదేళ్లలో దాదాపు 520 వరకు పిల్లలు వ్రాసిన పుస్తకాలు ప్రచురింపబడడం అందుకు నిదర్శనమని, 1996లో మానేరులో రచయితల సంఘం నిర్వహించిన స్వతంత్ర భారత స్వర్ణోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన స్వర్ణ భారతికి బాల



భారతి కవిత నీరాజనం అన్నింటికీ భూమిక కావడం సంతోషాదాయకమనీ,ఈ నేపథ్యంలో సిరిసిల్లకు చెందిన బాల సాహితీవేత్త,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పత్తిపాక మోహన్ బాల సాహిత్య రజతోత్సవం సందర్భంగా తెలంగాణలోని 30 బడుల్లో 30 సృజనాత్మక రచన శిల్పాశాలలు నిర్వహించడం జరుగుతుందని,దీనితోపాటు ఉత్తరం విలువ నేటి పిల్లలకు తెలిపేందుకు అవ్వ తాతకు ఉత్తరం రాద్దాం రండి కార్యక్రమము చోక్కాపు వెంకట రమణ సౌజన్యంతో నిర్వహిస్తున్నామని,పిల్లలు వాళ్ళ అమ్మమ్మ,నాన్నమ్మ,తాతలకు,ఉత్తరాలు వ్రాయడం ఈ కార్యక్రమం ఉద్దేశమని అన్నారు.ఈ కార్యక్రమానికి గరిపెల్లి అశోక్,డాక్టర్ సిరిసిల్ల చందన కన్వీనర్లుగా,కో కన్వీనర్లుగా ఆడెపు లక్ష్మణ్,ఎలగొండ రవి వ్యవహరిస్తారని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమా నికి సంబంధించిన గోడ పోస్టర్ ను ఆవిష్కరించా రు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యుని, ఉపాధ్యా యులు నరేందర్,సతీష్ బాబు, రాజలింగం,సురేష్, ఎలగొండ రవి,మంజుల, జయంతి పాల్గొన్నారు.

## అధిక వడ్డీలతో ప్రజలను మోసం చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**-సిరిసిల్ల డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి.**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



అధిక వడ్డీలతో ప్రజలను మోసం చేస్తూ ఆస్తులను ఆక్రమించుకుంటున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు సిరిసిల్ల డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.సిరిసిల్ల పట్టణం నెహ్రూ నగర్ కి చెందిన దుబాల మొండయ్య అనే వ్యక్తి అవసరం ఉన్న వారికి అధిక వడ్డీలతో అప్పులు ఇచ్చి,వారి వద్ద ఖాళీ బాండ్ పేపర్ల పైన సంతకాలు తీసుకోవడంతో పాటు వారి ఇంటి పత్రాలను తాకట్టు పెట్టుకొని అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తున్నాడని డిఎస్పి వెల్లడించారు. అప్పులు కట్టలేని వారి ఆస్తులను స్వాధీన పరుచుకోవడం తోపాటు ఇచ్చిన మొత్తం కన్నా ఎక్కువ విలువ గల ఆస్తులు తన పేరు మీద కానీ, ఇతరులకు అమ్మినట్టు కానీ రిజిస్ట్రేషన్ చేసుకుంటూ అమాయకపు ప్రజలను మోసం చేస్తున్నా డన్నారు. దుబాల మొండయ్య పై పిర్యాదులు వస్తున్న నేపథ్యంలో శనివారం సిరిసిల్ల టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్టు సిరిసిల్ల డిఎస్పీ తెలిపారు. దుబాల మొండయ్య చేతిలో మోసపోయిన బాధితులు చాలా వరకు ఉన్నారని,అట్టి బాధితులు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పీ తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్ ఆధ్వర్యంలో నాయకులతో కలిసి బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిది చెక్కులను శనివారం పంపిణీ చేశారు. గోరంటాల గ్రామానికి చెందిన కూర లక్ష్మి, ఎర్ర మంజుల ఒక్కొకరికి రూ.60 వేల రూపాయల చెక్కులను స్వయంగా ఇంటికి వెళ్లి అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

**బాధిత కుటుంబాలకు కేకే పరామర్శ..**

గంభీరావుపేట మండలంలో అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలకు సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి నాయకులతో కలిసి పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోట లింగం తల్లి కోట రాజవ్వ ఇటీవల మరణించగా,ఆమె చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే దమ్మన్నపేట గ్రామ ంలో జనగాం మల్లయ్య కుటుంబాన్ని కూడా పరామర్శించి మనో ధైర్యా న్ని కల్పించారు. నాగభూషణం అజ్మీరా భాస్కర్ నాయక్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విషం తాగి పత్రిలో చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి.

**సూర్య శంకరపట్నం**

విషం తాగి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన వృద్ధురాలు వివరాల్లోకి వెళితే అన్నా రోగంతో బాధపడుతూ ఆత్మహత్యకు పాల్పడిన.ఈ ఘటన మండల ంలోని కేశవపట్నం గ్రామంలో శనివారం వెలుగుచూసింది. గ్రామానికి చెందిన చేన్నవేణి లచ్చమ్మ (89) శుక్రవారం ఉదయం విషపూరి తమైన మందు తాగింది. గమనించిన కుటుంబ సభ్యులు కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స పొందుతూ చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఆరోగ్య సమస్యలతోపాటు గత కొంతకాలంగా మూత్ర సమస్య భరించలేక ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎవరిపై అనుమానం లేదని కేశవ పట్నం పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా బాధితురాలు కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పాకాల లక్ష్మణ్ రెడ్డి తెలిపారు.

## రోడ్డు వెడల్పు సమస్యలపై కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కి బిజెపి నాయకుల వినతి పత్రం.

**సూర్య శంకరపట్నం**



కేశవపట్నం రోడ్డు వెడల్పు సమస్య లపై శనివారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు వినతి పత్రం. అందజేసిన శంకరపట్నం బిజెపి మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో అందజేశారు. అనంతరం మండల నాయకులు మాట్లాడుతూ శంకరపట్నం మండలం కేశవపట్నం, నుంచి చెర్లపల్లె వయా ఎగ్లాస్ పూర్ (సైదాపూర్ -మండలం) వరకు బీటి రోడ్డు నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలంటూ కోరారు. కేశవపట్నం నుంచి వయ కరీంపేట మొగిలిపాలెం (తిమ్మాపూర్ మండలం) వరకు రోడ్డు ను వెడల్పు చేయుట గురించి మంత్రి కి వివరించారు. అలాగే కేశవపట్నం గ్రామంలోని అంబేద్కర్ స్టాక్స్ నుంచి కరీంపేట వయ మొగిలిపాలెం (తిమ్మాపూర్ మండలం) వరకు రోడ్డు వెడల్పు ఇరుకుగా ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులకు పడుతున్నారు. శంకరపట్నం తిమ్మాపూర్ సైదాపూర్ మండలాలలోని పలు గ్రామాల ప్రజలు రవాణా నిమిత్తం ఇట్టి రోడ్డును ఉపయోగించడం జరుగుతుంది. అయితే ఇట్టి రోడ్డు ఇరుకుగా ఉండటంతో పదే పదే ప్రమాదాలు జరుగుతున్నాయి.ఈ రోడ్డు వెడల్పు కొరకు నిధులు కేటాయించి ప్రజలు సమస్యలను పరిష్కరించాలంటూ మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాడా వెంకటరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు కొమురయ్య, నాయకులు బిజిలి సారయ్య, జంగ జైపాల్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూసో కళాశాల చైర్మన్ దేవేందర్ రావు జన్మదిన వేడుకలు..

**- నూరు వరాల మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపిన అధ్యాపకులు..**

**సూర్య బోయినపల్లి**

బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లి గ్రామం లో రూసో కళాశాల చైర్మన్ పెర్యాల దేవేందర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమములో రూసో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు "నూరు వరహాల" మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నీలోజిపల్లి గ్రామములోనీ పాఠశాల లో వెంకట్రావుపల్లి గ్రామం లోని ప్రాథమికొన్నత పాఠశాల,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నీ విద్యార్థుల కి నోట్ బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ దేవేందర్,సంపత్,వెంకట్రావుపల్లి మాజీ సర్పంచ్ బూర్గుల నందయ్య,ఉపసర్పంచ్ మల్లయ్య, వార్డు మెంబర్ రాజేంద్రప్రసాద్,రామరాజు ప్రధానోపాధ్యాయులు భూక్యా తిరుపతి, వేణుగోపాల చారి, కళావతి, ఉపాధ్యాయిని,ఉపాద్యాయులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## క్లూస్ టీమ్ తో దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు.

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డి పేట మండలంలోని బొప్పాపూరు గ్రామములోని పెద్దమ్మ ఆలయంలో దొంగలు చోరికి పాల్పడ్డ సంఘటనపై ఎల్లారెడ్డి పేట సి ఐ శ్రీనివాస్ గౌడ్ ,ఎస్ ఐ రమాకాంత్ లు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆలయాలలో దోపిడీకి పాల్పడుతున్న ముఠా కు సంభందించిన వ్యక్తులే పెద్దమ్మ ఆలయంలో దొంగతనానికి పాల్పడి వుండవచ్చున్న అనుమానంతో జిల్లాలోని క్లూస్ టీమ్ ను రప్పించి దర్యాప్తు చేపట్టారు. పెద్దమ్మ దేవాలయంలో క్లూస్ టీమ్ పోలీస్ బృందంతో పాటు సి ఐ శ్రీనివాస్ గౌడ్ ,ఎస్ ఐ రమాకాంత్ లు వెళ్లి దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. క్లూస్ టీమ్ బృందం పోలీసు అధికారులు టెక్నికల్ సిబ్బందితో వేలిముద్రలు సేకరించారు. దొంగలకు సంభందించిన ఆనవాళ్లు గుర్తించేందుకు ఆలయంలో ,పరిసరప్రాంతంలో తమ వెంట తెచ్చుకున్న పరికరాలతో పరిశీలించారు.

## ఇసుక రవాణా పర్మిషన్ ఒకవైపు,ప్రయాణం మరోవైపు

**సూర్య ముస్తాబాద్**



ఇసుక మాఫియా మండలములో ఇసుక పర్మిషన్ ఒక రూట్ కు ఇస్తే మరో వైపు నుండి ఇసుకను అధిక వేగముతో తరలిస్తున్నారనీ తోట దర్మెంధర్ అన్నారు.అవునూర్ మానేరు వాగు నుండి గూడెం మీదుగా వెల్లాల్సిన ఇసుకను పొతు గల్ నుండి తరలిస్తు అధిక వేగముతో ప్రాణాపాయం జరిగే విధంగా వెళ్తున్నారని గల్ఫ్ ఎన్ఆర్ఐ జిల్లా అధ్యక్షులు తోట దర్మెందేర్ అన్నారు.ఇసుక మాఫియా మండలములో రెచ్చిపోతుంది మొన్న రక్షక భట అధికారినీ విపరీతంగా గాయపరిచారు.ఎస్పీ ఇసుక మాఫియా కు ఎన్ని ఆదేశాలు జారీ చేసిన భయం భక్తి లేకుండా ఇసుక మాఫియా అధిక వేగముతో రెచ్చిపోతున్నారని,గతములో ఇసుక మాఫియా అతి వేగం వల్ల చాలా మంది ప్రమాదాలకు గురి అయిన నారని కావాటి మహిపాల్ అన్నారు.

## ముగిసిన టైప్ రైటింగ్ పరీక్షలు...

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



టైప్ రైటింగ్ పరీక్షలు వర్షప్రభావం ఉన్నా కూడా అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ బి. రాజగోపాల్ పర్యవేక్షణలో ప్రశాంతంగా శనివారం ముగిశాయి. ప్రిన్సిపాల్ రాజగోపాల్ పాలిటెక్నిక్ కళాశాలలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు. వర్షంలో కూడా విద్యార్థులందరూ పరీక్షలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదర్శ, స్టూడెంట్ టైప్ రైటింగ్ ఇనిస్ట్యూట్ ప్రిన్సిపాల్స్ మజీద్, రఫీ లు మాట్లాడుతూ... ప్రతి ఆరు నెలలకోసారి ప్రభుత్వం టైప్ రైటింగ్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈనెల 20న ఇంగ్లీష్, తెలుగు లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్ రెండు బ్యాచులు నిర్వహించారు. వాతావరణ దృష్ట్యా ఈనెల 21న జరిగే పరీక్షను రాష్ట్ర టెక్నికల్ బోర్డు వాయిదా వేయడం జరిగింది. మళ్లీ రాష్ట్ర ప్రభుత్వం డీఎస్సీ పరీక్షలు ప్రారంభమవుతున్నందున శనివారం యధావిధిగా టైప్ రైటింగ్ పరీక్షలను నిర్వహించారు. టైప్ రైటింగ్ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి ప్రభుత్వ, ప్రవేట్ ఉద్యోగాలలో ఉపాధి పొందడం సులభతరం అవుతుందని, కంప్యూటర్ పై గంట వ్యవధిలో చేసే పనిని, టైపు పాసైన వారు కేవలం 15 నిమిషాల్లో పూర్తి చేయడం జరుగుతుంది. నిరుద్యోగులే కాకుండా, ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఈ పరీక్షలకు హాజరవ్వడం జరిగిందని ప్రిన్సిపాల్స్ మజీద్, రఫీ తెలిపారు.

## రోడ్ పై వరి నాట్లు వేసి నిరసన తెలిపిన గ్రామస్తులు

**సూర్య కోనరావుపేట**



గ్రామానికి రోడ్డు సౌకర్యం లేనందుకు నిరసనగా కోనరావుపేట మండలంలోని మంగళ్ళపల్లి గ్రామస్తులు శనివారం రోడ్ పై వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. గ్రామానికి రావడానికి ప్రధాన రహదారి లో అంతర్గత ప్రధాన వీధులలో నడవటానికి వీలు లేకుండా పోయిందన్నారు.పలుమార్లు అధికారులకు, నాయకులకు మొర పెట్టుకున్న పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా రహదారులను బాగు చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఊరడి మధు,ఉప్పల శ్రీకాంత్,కొమిరెడ్డి జలంధర్, సాసాల రాకేష్, శ్రీనివాస్, ఉప్పుల రాకేష్,జలంధర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ ప్రథమ చికిత్స పై అందరికీ అవగాహన ఉండాలి

## -కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**సూర్య రాజన్న సిరిసిల్ల**

సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిసోసియేషన్) ప్రథమ చికిత్స విధానంపై అందరికీ అవగాహన ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని పురస్కరించుకొని శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ సీపీఆర్ పై అవగాహనతో విలువైన ప్రాణాలు కాపాడవచ్చని వివరించారు. అనంతరం అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ స్వయంగా సిపిఆర్ చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అందరికీ సిపిఆర్ ప్రక్రియ పై అవగాహన



కల్పించే ప్రయత్నంలో భాగంగా ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక వ్యక్తికి అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్టు అయినప్పుడు వారికి సి పి ఆర్ చేసినట్లయితే వారిని ప్రమాదం నుండి కాపాడగలుగుతామని అన్నారు. సిపిఆర్ పై అవగాహన లేకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయన్న ఆయన, సడన్ కార్డియాక్ అరెస్టు అయినప్పుడు ప్రథమ చికిత్స అందించాలన్నారు. దీనికై ప్రతి ఉద్యోగికి ఈ శిక్షణ అవసరం ఉందని తద్వారా ప్రాణాలు కాపాడవచ్చు అని తెలిపారు. కార్డియాక్ అరెస్టు అయిన వారికి వెంటనే సి పి ఆర్ చేస్తూ,108 అంబులెన్స్ కు సమాచారం ఇవ్వడంతో పాటు వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ, ఊపిరి అందిస్తే ఒక నిండు ప్రాణాన్ని కాపాడొచ్చని అన్నారు. ఈ దిశగా ప్రతి మండల కేంద్రంలోని ప్రజలకు, సిబ్బంది, అధికారులకు శిక్షణ పొందిన ట్రైనర్లతో శిక్షణా కార్యక్రమాలునిర్వహించనున్నట్లు, వారు తిరిగి ఇతరులకు శిక్షణ ఇస్తారని అన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వసంత రావు, ప్రత్యేక శిక్షణ పొందిన డాక్టర్లు శిక్షణ ఇవ్వడం జరిగింది.

ఈ శిక్షణ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రాజగోపాల్,ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, వైద్యులు, జిల్లా అధికారులు, ఇతర శాఖల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# కాళే శ్వరం పై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు అన్ని అబద్ధాలే

## - కళ్లుండి కూడా చూడలేని కబోధులు కాంగ్రెస్ నాయకులు - బీఆర్ఎస్ పార్టీ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరి శంకర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలు అబద్ధాలే అని .... కళ్లుండి కూడా చూడలేని కబోధులుగా మారారని బీ ఆర్ఎస్ నగర శాఖ అధ్యక్షుడు చల్ల హరిశంకర్ విమర్శించారు. మేడి గడ్డలో ఒక పిల్లర్ కుంగి పోతే దానిని భూతద్దంలో పెట్టి చూపిస్తూ మొత్తం కాలేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని అసత్య ప్రచారాలతో వాటిని నిజం చేయాలని చూశారని ఈరోజు నీటిని చూసి అవన్నీ అబద్ధాలేనని నిండు కుండాల ఉన్న నీళ్ళే సాక్ష్యం చెబుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం కేసీఆర్ను బద్నం చేయాలని ఆలోచనతో కాళేశ్వరం లో లోపాలు ఉన్నాయని ప్రయత్నాలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడు రాజకీయ ప్రయోజనాలు తప్ప రైతుల ప్రయోజనాలు పట్టవని అందుకే ఓవైపు రైతుల పంట పొలాలు ఎండుతున్న ప్రాజెక్టులో నీరు ఎత్తిపోయడం లేదని ధ్వజమెత్తారు. మిడ్ మనేరు, లోయర్ మానేరు జలాశయలు నీరు లేక డెడ్ స్టోరేజికి చేరుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వం భేషజాలకు పోయి నీటిని వదలడం లేదని అన్నారు. ప్రాజెక్టులపై కనీస అవగాహన లేని సుడా చైర్మన్ ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనం వృధా



అయ్యిందని విమర్శిస్తున్నారని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగడానికి కారణం కేసీఆర్ అని అంటున్న సూడా చైర్మన్ వ్యాఖ్యలకు ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. పదవులు రాగానే అడ్డగోలుగా విమర్శలు చేస్తే సరిపోదని కొంత విషయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు.కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మిడ్ మానేర్, లోయర్ మనేర్ జలాశయాలను గత ఏడాది జూలై మాసానికి నీటిని నింపగా నిండుకుండలా మారడంతో గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. గత ఏడాది వరకు నగరవాసులకు ఇంటింటికి ప్రతిరోజు నల్లా నీరు పుష్కలంగా ఇచ్చే పరిస్థితి నుండి నేడు తాగునీటిని అందించే పరిస్థితి లేకుండా పోయిందని అన్నారు. నగరవాసులు తాగునీరు లేక ఇబ్బంది పడే విషయంపై స్పందించని సుడా చైర్మన్ కేవలం రాజకీయాల కోసం కేటీఆర్ పర్యటనను విమర్శించారని అన్నారు. కేటీఆర్ ను విమర్శించే స్థాయి సుడా చైర్మన్ కు లేదని తెలుసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులకు నిత్యం రాజకీయాలే తప్ప ప్రజా ప్రయోజనాలు పట్టవని అన్నారు.

# గాయత్రి పంప్ హౌస్ నుండి మిడ్ మానేరు కు నీటి విడుదల..

## - హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య బోయినపల్లి /రామడుగు**

రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్ నుండి మిడ్ మానేరుకు నిరు విడుదల చేశారు.చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశానుసారం పూజా కార్యక్రమాలు నిర్వహించి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది.. ఈ సందర్భంగా జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి ,జిల్లా బీసీ సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు గౌడ్ మాట్లాడుతూ కేవలం కాంగ్రెస్ పార్టీ తోనే రైతుల యొక్క అభివృద్ధి సాధ్యమని స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి కలలో పుణ్యమే నేటి ఎల్లంపల్లి ప్రాజెక్టు దీని



ద్వారా గాయత్రి పంప్ హౌస్ నుండి మిడ్ మానేరు మీదుగా పంట పొలాలకు నీరు అందించడం జరుగుతుందనిపేర్కొన్నారు.. దీనికిగాను కృషి చేసిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ , చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేరెళ్ల కవితా రాజు ,మండలంలోని నాయకులు కొక్కెరగుంట సింగిల్ విండో చైర్మన్ ఒంటెల మురళీకృష్ణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పంజాల శ్రీనివాస్ గౌడ్ , మాజీ సర్పంచ్లు వీర్ల నరసింహారావు, కాడ శంకర్ , లక్ష్మీపూర్ మాజీ సర్పంచ్ జంకిటి చంద్ర రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ములుగు రాజశేఖర్ గౌడ్, కర్ణం శ్రీనివాస్, బత్తిని మధు గౌడ్ ,సోషల్ మీడియా ఇంచార్జ్ జవాజి అజయ్ ,తడగొండ లక్ష్మణ్, బీసీ సెల్ అధికార ప్రతినిధి కడారి రాయుడు ,వినయ్ గౌడ్ ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ లో బోనాల పండుగ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలోని న్యూ కాకతీయ పాఠశాలలో శనివారం బోనాల పండుగ వేడుకలు పిల్లల సంతోషాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఆషాడ మాసంలో జరిగే బోనాల పండుగ గురించి పిల్లలకు వివరించడానికి పిల్లలతో బోనాలు తయారుచేసి పండుగను నిర్వహించారు. పండుగ విశేషాలను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి. రాజ్ కుమార్, డైరెక్టర్లు గోపాల్, వెంగళరావు, టీచర్స్ శ్రీనివాస్, ఉపేంద్ర, శైలజ, రమేష్, అనిల్, మౌనిక, సరిత తదితరులు పాల్గొన్నారు.





# లక్ష్యం మేరకు ఆయిల్ పామ్ సాగు విస్తరించాలి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును విస్తరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం ఉద్యానవన శాఖ పై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం మన జిల్లాలో 2000 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ లక్ష్యం కాగా, ఇప్పటి వరకు 1500 ఎకరాల పరిధిలో ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, 200 ఎకరాల విస్తీర్ణంలో ప్లాంటేషన్ జరిగిందని అన్నారు. ఆయిల్ పామ్ సాగు ముందుకు వచ్చిన రైతులు త్వరితగతిన పంట పొలాల్లో ఆయిల్ పామ్ సాగు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని, డ్రిప్ ఏజెన్సీ లతో సమన్వయంతో పని చేస్తూ రైతులకు సకాలంలో డ్రిప్ ఇరిగేషన్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ సాగుతో పాటు పండ్ల తోటలు పెంపకం, కూరగాయల సాగు, ఇతర ఉద్యానవన శాఖ కార్యక్రమాల లక్ష్యాలను పూర్తి చేసేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, హార్టికల్చర్ అధికారులు జ్యోతి శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# మండలాల వారీగా ప్రభుత్వ భూములను గుర్తించండి

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్.

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



శుక్రవారం కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ లో ఎమ్మార్వో, ఆర్డీవోలతో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి సమస్య లు ప్రజా వాణి, ఫిర్యాదులు వక్ఫ్ భూములు, ప్రభుత్వ భూములు , మండల వారిగా ప్రభుత్వ భూమిని గుర్తించాలని ఎమ్మార్వో ల కు సూచించారు. ప్రతి మండల ఎమ్మార్వో ఆఫీస్ భూమి వివాదాలు, కోర్టు కేసుల్ని ఎప్పటికపుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ పి రాంబాబు, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి ఆర్డీవో లు , మధు సూదన్, ఆనంద్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు...

## -సర్టిఫికెట్ జారీలో ఇబ్బందులు పెట్టవద్దు

## -అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం లో పెండింగ్ ఉన్న భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ రామగిరి తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఉన్న పెండింగ్ ధరణి సమస్యలు ,భూసేకరణ, వివిధ సర్టిఫికెట్ల జారీ మొదలగు అంశాల పై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మండలం లో పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. జాతీయ రహదారి నిర్మాణం కోసం అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని, సింగరేణి విస్తరణలో భాగంగా పెద్దంపేట గ్రామంలో సేకరిస్తున్న సామాజిక ఆర్థిక సర్వే నివేదికల గురించి చర్చించి పలు సూచనలు చేశారు. వేల్గల్ పహాడ్ అటవీ భూముల సమస్య త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మీ-సేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రామగిరి మండల తహసీల్దార్ బోర్కరి. రాంచందర్ రావు, నాయబ్ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస, ఆర్ఐ లు పోనగంటి సంపత్, కే. మహేష్ బాబు, రెవెల్లి నిహారిక, సర్వేయర్ నాగండ్ల రాధిక, ఎఎస్వో రాయిళ్ల సమత, జూనియర్ అసిస్టెంట్ యశ్వంత్, శివ కుమార్, నరేష్, వరలక్ష్మి, రజిత, స్వప్న పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు తెలియజేయాలి

## - బీజేపీ జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్

**సూర్య, ఇల్లందకుంట**

ఇల్లందకుంట మండలంలో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశాన్ని మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బిజెపి జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథక ాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీల అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని మండిపడ్డారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని దుయ్యబ ట్టారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో అత్యధిక సర్పంచ్, ఎంపీటీసీ జడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మరో జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా



వ్యతిరేక విధానాలకు నిరసనగా బిజెపి శ్రేణులు సమిష్టిగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పార్టీ కార్యకర్తలు పార్టీ పటిష్టత కోసం పనిచేస్తూనే ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజా సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోలేదని కరుణాకర్ మండిపడ్డారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి పైసల పంచాయితీలకు కౌశిక్ రెడ్డి ప్రాధాన్యత ఇస్తున్నాడని బింగి కరుణాకర్ ఆరోపించారు. కొత్తగా ఏర్పడ్డ ఇల్లందకుంట మండలంలో ఇప్పటివరకు ప్రభుత్వ సొంత కార్యాలయాలు లేకపోవడం దురదృష్టకరామని అన్నారు. వెంటనే ప్రభుత్వ కార్యాలయం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలు మండల పార్టీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టి చర్చించాలని, ప్రధాన సమస్యలపై ఉద్యమించాలని మండల కమిటీలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రాపర్తి ప్రసాద్, మండల అధ్యక్షులు సింగిరెడ్డి తిరుపతి రెడ్డి, మండల సంస్థాగత ఇన్చార్జి బింగి కరుణాకర్, అంత%శీ% ఎల్లారెడ్డి, కంకణాల సురేందర్ రెడ్డి, ఎండి షఫీ ఖాన్, తాళ్ల లావణ్య, కందాల రాజేందర్, తడిగొప్పుల రమేశ్, మట్ట పవన్ రెడ్డి, గుత్తికొండ రాంబాబు, రమణాచారి, కొత్త శ్రీనివాస్, బక్కతట్ల రాజయ్య, నూనె శివ, ఇరువాల రమేశ్, జోడు సంపత్, మురహరి గోపాల్, నర్రా మధుకర్ రెడ్డి, ఉప్పు దుర్గయ్య, వినయ్, రవీందర్, తిరుపతి గౌడ్, రమేశ్, సాయి రెడ్డి, సంజీవ రెడ్డి, సదాకర్ రెడ్డి, ప్రణీత్ రెడ్డి, మదాసు మొగిలి, తుపాకుల సతీశ్ , స్వామి దాసు, వెంకటేశ్, అశోక్, శ్రావణ్, కుమార్, రాములు, శ్రీనివాస్, మురళీ, రాజు, అనిల్, పాపిరెడ్డి, లింగయ్య, సదాకార్ రెడ్డి,భద్రయ్య, రాకేష్ , రాజిరెడ్డి, సమ్మయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

### -జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సూర

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, పాలకుర్తి మండలం జిడి నగర్ తాజా మాజీ సర్పంచ్ సూర సమ్మయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్లా శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య, ఆసంపల్లి లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ ఆసంపల్లి శ్రీనివాస్ (వాసు )ఆధ్వర్యంలో గన్ శ్యామ్ దాస్ నగర్ మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత నోట్ బుక్కుల పంపిణిలో భాగంగా గొడుగులు,పెన్నులు, పెన్సిల్స్,ఎరేజర్స్,కంపాస్ బాక్స్ పంపిణి చేయడం జరిగింది. 34 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. అసంపల్లి శ్రీనివాస్ కి జి.డి నగర్ స్కూల్ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ వెంకటేశ్వర్ రావు,టీచర్ ప్రభాకర్ రెడ్డి,పాలకుర్తి మండల ప్రధాన కార్యదర్శి అరుకల సతీష్,డీసీసీ మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఇబ్రహీం,జి.డి నగర్ మాజీ ఇంచార్జ్ ఉపసర్పంచ్ రెడ్డపాక వసంత మల్లేష్,బామ్లా నాయక్ తండా మాజీ ఉప సర్పంచ్ జ్యోతి శంకర్ నాయక్,రానాపూర్ మాజీ ఉపసర్పంచ్ బాలగోని కుమార్ గౌడ్, కన్నాల గ్రామ శాఖ అధ్యక్షుడు భూత గడ్డల రమేష్,రానాపూర్ గ్రామ శాఖ ఉపాధ్యక్షులు శ్రీకాంత్,జి.డి నగర్ తాజా మాజీ వార్డు సభ్యులు సంపంగి కుమార్ మరియు ఓర్స్ కొమరమ్మ ఎల్ల స్వామి,నాయకులు బడుగు మహేందర్,బూర్ల శంకరయ్య, గుండేటి రమేష్,దాసరి సాగర్, బొంగోని మల్లేష్,దేశెట్టి రవి, మామిడి సమ్మయ్య, శనిగారపు మల్లయ్య,రేగుల సంజీవ్,చైతన్య,మురళి, మరియు కార్యకర్తలు నాయకులు తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది...

## జేఎన్టీయూ కళాశాలలో విద్యార్థులకు కౌన్సిలింగ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీలో గల జేఎన్టీయూ కళాశాలలో సింగరేణి కార్మికుల పిల్లలకు శనివారం కౌన్సిలింగ్ నిర్వహించారు. మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలతో సింగరేణి యాజమాన్యం చేసుకున్న ఒప్పందం ప్రకారం సింగరేణి ఉద్యోగుల పిల్లలకు బీటెక్ సీట్ల కేటాయింపుకు శనివారం కౌన్సిలింగ్ జరిగింది. ప్రతి బ్రాంచ్ లో మూడేసి సీట్లతో ఎగ్జిక్యూటివ్స్ కోటా కింద ఆరు బ్రాంచ్ లలో 18, కార్మికులకు 18 సీట్లు మొత్తం 36 కేటాయించారు. ఇట్టి సీట్లకై కార్మికుల పిల్లలు 29 మంది దరఖాస్తు చేసుకోగా, అధికారుల పిల్లలు 7 గురు దరఖాస్తులు సమర్పించారు. కౌన్సిలింగ్కు ముగ్గురు అధికారుల పిల్లలు, 12 మంది కార్మికుల పిల్లలు హాజరైనారు. ఇందులో ఇద్దరు అధికారుల పిల్లలు, 9 మంది కార్మికుల పిల్లలు ఐదు సిఎస్ఇ, నాలుగు సిఎస్ఎం, ఒకటి మైనింగ్, ఒకటి ఇఇఇ లో సీట్లను ఎంపిక చేసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కౌన్సిలింగ్ లో జేఎన్టీయూ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ కృష్ణమోహన్, సింగరేణి హెచ్ ఆర్ డి జిఎం కృష్ణయ్య, కార్పొరేట్ పర్సనల్ డిజిఎం విలాస్ పోదార్, ఆర్జీ-3 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, హెచ్ ఆర్ డి డిజిఎం జాఫర్, శ్రీకాంత్, కళాశాల ఆఫీస్ సూపరింటెండ్ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలపై చలో హైదరాబాద్

**సూర్య -కోరుట్ల**

ఈనెల 31న,ప్రభుత్వ పాఠశాల వంట కార్మికుల సమస్యలు పరిష్కరి ంచాలని కోరుతూ చలో హైదరా బాద్ కార్యక్రమం జయప్రదం చేయాలని ఏఐటియుసి అధ్యక్షులు సుతారి రాములు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మధ్యన భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఐఐటిసి ఆధ్వర్యంలో తమ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ శనివారం జిల్లావిద్యాధికారి ( డిఈఓ )మండల రిసోర్స్ పర్సన్ ఎంఈఓ కార్యాలయంలో వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 22 సంవత్సరాలుగాపిల్లలకు నాణ్యమైన భోజనాన్ని పెడుతూ ప్రభుత్వ పాఠశాలలో పిల్లల సంఖ్య పెంచుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు మంచి పేరు తీసుకురావడంలో ప్రధాన భూమిక పోషిస్తున్నారని అన్నారు .కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ కార్మికుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తూ మధ్యన భోజనానికి బడ్జెట్లో నిధులను కేటాయింపు పెంచకుండా గత బకాయిల బిల్లులు చెల్లించకుండా కార్మికులతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మిడ్ డే మిల్స్ వర్కర్స్ యూనియన్ నేతలు కొంక భాగ్యలక్ష్మి సంగెం, పద్మ జ,జమున ,పోషక్క,కొంతం రాజు, ఎండి మౌలానా, గంగాధర్ ,వెన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఫారెస్ట్ డిజిఎం కర్ణ పుట్టిన రోజు వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీలోని సింగరేణి పబ్లిక్ పార్క్ వద్ద ఆర్జీ-3 ఫారెస్ట్ డిజిఎం బానోత్ కర్ణ నాయక్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫారెస్ట్ కాంట్రాక్టర్లు %aa% పార్క్ గార్డెన్ వర్కర్లు తో కలిసి కేక్ కట్ చేశారు..అనంతరం ఒక మొక్కను నాటారు. ప్రతి ఒక్కరు పెళ్లిరోజు సందర్భంగా.. పుట్టినరోజు సందర్భంగా.. మొక్కలను నాటి పెంచే దిశగా ఉండాలన్నారు.. ప్రతి పౌరుడు పర్యావరణ పరిరక్షణను బాధ్యతగా తీసుకోవాలని సూచించారు. ఆర్జీ-3 సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రతి రోజు వివిధ జాతుల అనేక మొక్కలను నాటి పెంచడం జరుగుతుందని అన్నారు.సింగరేణి ప్రభావిత గ్రామాల్లో రోడ్లకు ఇరువైపుల మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. సింగరేణి సంస్థ లో ఆర్జీ-3 డివిజన్ పర్యావరణలో ముందు దిశగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో కాంట్రాక్టర్లు మరియు గార్డెన్స్ వర్కర్లు పాల్గొన్నారు.





## పంచాయితీ కార్యదర్శులకు సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో శనివారం పంచాయతీ కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. ఇక్కడ పనిచేసి కూనారం కి బదిలీ అయిన పెండ్లి రమ్యను, ముత్తారం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చిన గంగుల సంతోష్ ను తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు, మాజీ సర్పంచ్ కెక్కేర్ల శ్రీనివాసులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షురాలు కెక్కేర్ల స్వరూప, కారోబార్ కొండపర్తి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ తోగరు పాపమ్మ పాల్గొన్నారు.

## ఎంపీవోగా బాధ్యతలు స్వీకరించిన అనిల్ రెడ్డి

**సూర్య జూలపల్లి**

జూలపల్లి మండల పంచాయతీ అధికారిగా అనిల్ రెడ్డి శనివారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన ఉద్యోగుల సాధారణ బదిలీలలో భాగంగా ఇక్కడ పనిచేస్తున్న పంచాయతీ అధికారి కిరణ్ ముత్తారం మండలానికి బదిలీ కాగా ఎలిగేడు మండల పంచాయతీ అధికారి జూలపల్లికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల సమస్యలను పరిష్కరించడానికి అంకిత భావంతో విధులు నిర్వహిస్తానని తెలిపారు.ఆయనకు మండల పరిషత్ సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## పద్మశాలి నూతన కార్యవర్గాన్ని సన్మానించిన బిజెపి కార్యవర్గ సభ్యురాలు

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగూర్ గ్రామానికి చెందిన నూతన పద్మశాలి సేవా సంఘం కార్యవర్గం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, పద్మశాలి రాష్ట్ర నాయకులు భోగ వెంకటేశ్వర్లు ఆహ్వానం మేరకు శనివారం జగిత్యాలలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని భోగ శ్రావణి, వెంకటేశ్వర్లు శాలువా తో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఆడెపు నరసయ్య, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు మిట్టపల్లి నారాయణ, నూతన అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఆడేపు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మల్లేష్ పాల్గొన్నారు.

## సౌదీలో జిల్లా వాసి అదృశ్యం

**సూర్య బీర్పూర్**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన కందుల తిరుపతి (35) సౌదీలో అదృశ్యం అయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. బీర్పూర్ లో శనివారం వారు మాట్లాడుతూ జిద్దాలోని గ్రీన్ రెడ్ కంపెనీలో పని చేసే తిరుపతి చివరిసారి 2023 డిసెంబర్ 7 న కుటుంబ సభ్యులతో మాట్లాడాడని, అప్పటి నుంచి ఇతని ఆచూకీ లేదని కన్నీరు మున్నీరుగా విలపించారు. తిరుపతికి భార్య అనూష, కుమారులు శ్రీవర్ధన్, శ్రీజన్ ఉన్నారు

## ప్రగతి పాఠశాలలో తెలంగాణ బోనాల సంబరాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కలవచర్ల గ్రామంలో ప్రగతి పాఠశాలలో బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు అమ్మవారి వేషధారణలో మరియు పోతురాజు వేషధారణలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి, మరియు పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# సొంత ప్రయోజనాల కోసమే ఎమ్మెల్యే పార్టీ మారారు.

**- తీపిలేని ఉగాది పచ్చడిల రాష్ట్ర బడ్జెట్ - జెడ్పి తాజా మాజీ చైర్ పర్సన్ వసంత**

**సూర్య,రాయికల్**

అధికారం చేపట్టిన ఏ ప్రభుత్వమైనా ప్రజల కోసం, అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడతాయని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని,ఎమ్మెల్యే సొంత ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ పార్టీ లో చేరారని తాజా మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ విమర్శించారు.శనివారం రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ రాయికల్ గ్రామపంచాయతీని మూడవ శ్రేణి మున్సిపాలిటీగా ఉన్నతీకరించి, పట్టణ అభివృద్ధి కోసం అప్పటి మాజీ ఎంపీ కవిత రూ. 25 కోట్ల నిధులను నిధులు మంజూరు చేశారన్నారనీ గుర్తు చేశారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గడిచిన ఐదేళ్ల కాలంలో రాయికల్ మండల,పట్టణ అభివృద్ధికి తనకున్న సిడిపి నిధుల నుండి ఒక్క రూపాయి కూడా కేటాయించలేరని ఎద్దేవా చేశారు.అభివృద్ధిలో ఉన్న పనులకు నిధులు కేటాయించి పట్టణ



ప్రగతికి పాటుపడాలన్నారు.నియోజకవర్గం అభివృద్ధి కోసమే పార్టీ మారానని చెప్పుకొస్తున్న ఎమ్మెల్యే,అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యేకు తెలియకపోవడం బాధాకరమన్నారు.బిఆర్ఎస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ మారి,కాంగ్రెస్ లో చేరితే పార్టీకి నష్టమేమీ లేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలను అమలు చేసేందుకు నిరంతరం ప్రజల పక్షాన ఉండి పోరాటం చేస్తానని అన్నారు.1కోటి 63 లక్షల జనాభా ఉన్న మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్లో కేవలం రూ.39 వేల కోట్లు నిధులను కేటాయించడం తీపిలేని ఉగాది పచ్చడ్ల బడ్జెట్ కేటాయింపు ఉందని ఎద్దేవా చేశారు.రుణమాఫీ తో రైతుల్లో ఆందోళన వ్యక్తం అవుతుందని రైతుబంధును రైతు భరోసా పేరు మారిన రైతుల కష్టాలు తీరలేవన్నారు.ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గత కాంగ్రెస్ పార్టీ పథకాలను వ్యక్రీకరించి పార్టీ మారాక ఏకీభవించడం ఎమ్మెల్యే రెండు నాలుకల ధోరణి బయటపడ్డదన్నారు. సమస్యలు ఉంటే ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని అండగా ఉండి ఆదుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు తురగ శ్రీధర్ రెడ్డి,మ్యాకల కాంతారావు,వల్లకొండ మహేష్, శ్రీరాముల సువర్ణ సత్యనారాయణ ,మారంపెల్లి సాయి కుమార్,బి ఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్,మహిళ అధ్యక్షురాలు స్పందన,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయశ్రీ,లౌవుడియా సురేందర్ నాయక్,దొంతి నాగరాజు,బర్కం మల్లేష్ యాదవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు

**- మంథని నూతన పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బొల్లంపల్లి రాజు**

**సూర్య మంథని**



పౌరులు శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మంథని పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన బొల్లంపల్లి రాజు పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీస్ ద్వారా ప్రజలకు సత్వరమే సేవలందించే దిశగా పనిచేస్తామని శనివారం పాత్రికేయుల సమావేశంలో ఆయన పేర్కొన్నారు. మత్తు పదార్థాలు వినియోగించిన, క్రయవిక్రయాలు జరిపిన, సరఫరా చేసిన ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. బెల్ట్ షాపులపై కొరడా ఝులిపిస్తామని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరు చేసిన సహించేది లేదని ఆయన పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, మొబైల్ ఫోన్ వాడకం పట్ల విద్యార్థులను వారి తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని, అనవసర మెసేజ్లకు స్పందించకూడదని, వ్యక్తిగత విషయాలు ఎవరితో పంచుకోకూడదని ఆయన వివరించారు. మంథని ప్రజలంతా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, పౌరులు, యువత బాధ్యతాయుతంగా మెలగాలని ఆయన పేర్కొన్నారు.

## గురుకుల అధికారులపై చర్యలు తీసుకోవాలి..

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గురుకుల సాంఘిక సంక్షేమ వసతి గృహాలను గాలికి వదిలేయడం జరిగిందంటూ సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు.ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుండి ఈరోజు వరకు విద్యార్థు ల మరణాలు జరుగుతూనే ఉన్నాయని, ముమ్మాటికీ ఇవి ప్రభుత్వ హత్యలేనని వీటిపై ప్రత్యేక కమిటీ వేసి కారణమైన వారిని శిక్షించాలని అన్నారు.అధికారుల నిర్లక్ష్యంతో చనిపోయిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వం ఆదుకోవాల ని కోరారు.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్,నాయకులు నవీన్,కోడం వెంకటేష్,రుద్ర వేణి సుజిత్,కోడి రోహిత్, సాయి, హర్షిత్, అరవింద్, తిరుపతి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## నిలిచిన ప్రజల రాకపోకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కొత్తపల్లి గ్రామం వద్ద అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కల్వర్టుపై నీరు ప్రవహించడంతో ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. శనివారం ఎంపీడీవో శ్రీనివాస్ ఎంపీ ఓ ఫయాజ్ పరిశీలించి కల్వర్టుకు ఇరువైపులా ముళ్లకంచలు వేసి ప్రయాణికులు ఇటుగా రావద్దని గ్రామంలో చాటింపు వేయించారు.

## వర్షాకాలంలో విద్యార్థులు పాత గోడల వద్ద ఉండకూడదు.

**సూర్య, సెంటినరీ కాలనీ**



వర్షాకాలంలో విద్యార్థులు పాఠశాలల్లోని పాత గోడల వద్ద ఉండకూడదని కమాన్ పూర్ తహసిల్దార్ ఆరిపోద్దిన్ అన్నారు. శనివారం కమాన్పూర్ ప్రభుత్వ పాఠశాలను తహసీల్దారు పరిశీలించారు. అలాగే పాఠశాలలో నిలిచిపోయిన నీటిని బయటికి పంపించాలని సూచించారు. కాగా విద్యార్థులు వర్షాల్లో తెలియకుండా శ్రద్ధగా విద్యను అభ్యసించాలని అన్నారు. మధ్యాహ్న భోజనాన్ని నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు.

**రిజర్వాయర్ ను పరిశీలించిన తహసీల్దార్:-**

కమాన్ పూర్ మండలం గుండారం రిజర్వాయర్ ను తహసీల్దార్ ఆరిపోద్దిన్ శనివారం పరిశీలించారు. గత వారం రోజులుగా భారీగా వర్షాలు కురుస్తుండడంతో రిజర్వాయర్ లోకి వర్షపు నీరు భారీగా చేరుతోంది. గుండారం రిజర్వాయర్ లోకి గౌరీ గుండం ద్వారా పెద్ద ఎత్తున వరద చేరడంతో 12 అడుగుల కెపాసిటీ ఉన్న రిజర్వాయర్ ఈపాటికి నిండుకుండలా కళకళలాడుతోంది. అలాగే భారీగా నీరు చేరడంతో మత్తడి ద్వారా నీరు మండల వాగు చౌట వాగు ద్వారా మంథని గోదావరిలోకి చేరుతోంది. రిజర్వాయర్ నిండిపోవడంతో తహసీల్దార్ ఆర్ ఎస్ బి గేట్లను పరిశీలించారు . అలాగే కరకట్ట తదితర వాటిని పరిశీలించారు. ఆయన వెంట గిర్ధవర్ గౌతమ్ తదితరులు ఉన్నారు.

## తాసిల్దార్ కార్యాలయం సందర్శించిన .. ఆర్డిఓ రాజేశ్వర్

**సూర్య బోయినపల్లి**

మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ పుష్పలతకు, కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని తాసిల్దార్ కార్యాలయం ను ఆర్డీవో రాజేశ్వర్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేసిన అనంతరం ఆర్డిఓ మాట్లాడుతూ మరో రెండు రోజులు జిల్లాకు వర్ష సూచనలు ఉండడంతో ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని గొర్రెల కాపర్లు రైతులు వాగులు దాటే ప్రయత్నం చేయొద్దని కోరారు. కార్యదర్శులు గ్రామాలలో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను చూడాలని అన్నారు . వర్షానికి కూలీ పోయే ఇల్లు ఉంటే వెంటనే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని కార్యదర్శులకు సూచించారు. మండల స్థాయి అధికారులు సైతం ఎప్పటికప్పుడు గ్రామాలను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఆయన వెంట తాసిల్దార్ పుష్పలత ఉన్నారు.





## వర్షాకాలం దృష్ట్యా బీద ఇండ్లవారికి తర్పాలిన్ కవర్స్, డిన్నర్ సెట్ లు అందజేత

**సూర్య మంథని**

శుక్రవారం రోజున మంథని మున్సిపల్ పరిధిలో వర్షాల కారణంగా కూలిపోయే స్థితిలో ఉన్న ఇళ్ల వారికీ, ఇంటిలోకి నీరు చేరి ఇబ్బంది పడేవారికి రెడ్ క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో డిస్ట్రిక్ ప్రెసిడెంటు మరియు ఛైర్మెన్ కావేటి రాజగోపాల్ గార్ల ఆదేశాల మేరకు తర్పలిన్ కవర్స్, డిన్నర్ సెట్ లు రెడ్ క్రాస్ సొసైటీ వారు అందజేశారు . మంథని మున్సిపల్ పరిది లోని కుంట సమ్మక్క, సందీప్, సుధాకర్, లచయ్య, సుగుణ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ తూము రవీందర్, మంథని నియోజకవర్గ అద్యక్షులు మెడగోని వెంకటేష్ గౌడ్, సభ్యులు పోతరవేని క్రాంతి కుమార్, రాపర్తి అఖిల్, బిట్టు, సబ్బని సమ్మయ్య లు తదితరులు ఉన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన గొల్లపల్లి యువకుడు

**సూర్య, ఎల్లారెడ్డిపేట**



మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన గుర్రాల విజయ్ రెడ్డి గత కొన్ని సంవత్సరాలుగా వైద్యరంగంలో తన సేవలందిస్తున్నాడు. ఈ సేవలను గుర్తించిన ఎషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ, హొసూరు, తమిళనాడు వారు గుర్రాల విజయ్ రెడ్డి కి డాక్టరేట్ అవార్డును శనివారం తమిళనాడు లో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన మాస్టర్ వి. బాబు విజయన్, ఎషియా ఇంటర్నేషనల్ కల్చరల్ అకాడమీ వ్యవస్థాపకులు, అడ్వైసరి బోర్డు, డా.కె.ఎ.మణికరణ్, ప్రెసిడెంట్ ఆఫ్ తమిళనాడు, డా. జ్ఞానశేఖర్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, కృష్ణగిరి లు గుర్రాల విజయ్ రెడ్డి ని అభినందించి గౌరవ ప్రధమైన డాక్టరేట్ అవార్డుని ప్రధానం చేశారు. సందర్భంగా విజయ్ రెడ్డి మాట్లాడుతూ... డాక్టరేట్ పట్టాపొందిన విజయ్ రెడ్డిని రాచర్ల గొల్లపల్లి గ్రామస్తులు అభినందించారు.

## మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా బోనాల పండుగ

**సూర్య కోనరావుపేట**



ఆషాడ మాసాన్ని పురస్కరించుకొని కోనరావుపేట మండలంలోని కొలనూర్ లో గల మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాలలో శని వారం అత్యంత ఉత్సాహంగా భక్తిశ్రద్ధలతో బోనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మండల చిరంజీవి జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు నెత్తిన బోనాలు పెట్టుకుని పాఠశాల నుండి ర్యాలీగా వెళ్లి స్థానిక గ్రామ దేవతకు పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు చేసిన నృత్యాలు, పోతరాజుల విన్యాసాలు, ఆహుతులను ఎంతగానో ఆకర్షించాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని పాఠశాల ప్రిన్సిపాల్ సునీత తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ట్రాక్టర్ కేజీ వీల్స్ రోడ్లపైకి వస్తే కఠిన చర్యలు

**- ఎస్సై ఆర్ ఉమా సాగర్ సూచన**

**సూర్య ఎండపల్లి**

ట్రాక్టర్లను కేజీ వీల్స్తో బీటీ రోడ్లు, సీసీ రోడ్లపై నడపడం వల్ల దెబ్బతింటున్నాయని, కేజీ వీల్స్తో ట్రాక్టర్లను రోడ్లపై నడిపిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై ఆర్ ఉమా సాగర్ హెచ్చరించారు. ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రజలకు మెరుగైన సుఖవంతమైన ప్రయాణం కోసం కోట్లాది రూపాయల ప్రజాధనంతో గ్రామాల మధ్య వేసిన బిటి రోడ్ల పైన కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు నిర్లక్ష్యంగా కేజ్ వీల్స్ తో నడపడం వల్ల వర్షాకాలంలో వర్షపు నీటికి గుంతలుగా ఏర్పడి రోడ్లు అధ్వానంగా తయారై రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారని, రోడ్లపై కేజ్ వీల్స్ తో ట్రాక్టర్లు కనబడితే ఇకపై వాటిపై కేసు నమోదు చేసి సీజ్ చేస్తామని, కేజ్ వీల్స్ ఉన్న ట్రాక్టర్ డ్రైవర్లు వారు రోడ్డుపై వచ్చేటప్పుడు వారి కేజ్ వీల్స్ కి పట్టిలు అమర్చుకొని రోడ్డుపై వెళ్లవలసిందిగా కేజీ వీల్స్తో రోడ్లు దెబ్బతింటున్నాయనికేజ్ వీల్స్ తో ట్రాక్టర్లు రోడ్లపైకి వస్తే సీజ్ చేస్తామని సూచించారు.

# పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత

## -సీజన్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి - 16 వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి

సూర్య -కోరుట్ల



పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని కోరుట్ల మున్సిపల్ 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మా రాజారెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జ్వరం సర్వే ను వైద్య అధికారులు చేపట్టగా ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత మన అందరి బాధ్యత అని అన్నారు. ఇండ్లలో ఉన్న నీటి కుండీలు, పాత డ్రమ్ములు, కాళీ కొబ్బరి బోండాలు, వివిధ వాహనాల టైర్లు ఇతర నీరు నిలువ ఉండే ప్రాంతాల్లో నీరు ఉండకుండా ఖాళీ చేయాలని కోరారు. ఇళ్లలోని చెత్తను రోడ్లపై మురికి కాలువలో వేయకూడదని చెత్త బండికి అందించాలన్నారు. వర్షాకాలం సందర్భంగా సీజన్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా దోమల నివారణ జరుగుతుందన్నారు. వేడి చేసిన నీరును త్రాగాలని ,చల్లని పదార్థాలు తినకూడదని కోరారు. జ్వరం సర్వే సందర్భంగా వార్డులోని ఇంటింటా వైద్యాధికారులు సర్వే చేసి జ్వరం ఉన్నవారికి మందులను అందజేశారు. ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి ధనంజయ్ ,ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.

# కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

- పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని పెల్లి ఆనంద్ రావు

సూర్య ఇబ్రహీంపట్నం

కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లోని పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అదేవిధంగా ఉపాధ్యాయులకు త్వరలోనే మినిమం టైం స్కేలు ఇప్పిస్తామని పిఆర్టియుటిఎస్ జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి బోయిని పెల్లి ఆనందరావు తెలిపారు. పంచాయతీరాజ్ ప్రభుత్వ ఉపాధ్యాయుల వలె కేజీబీవీ ఉపాధ్యాయులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వారన్నారు. పిఆర్టి యుటిఎస్ సభ్యత నమోదులో భాగంగా ఈరోజు ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా వర్షా కొండ ఇబ్రహీంపట్నం గోదురు తిమ్మాపూర్ పాఠశాలలో సభ్యత నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు అశోక్ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ రావు, రాష్ట్ర బాధ్యులు చిన్నయ్య, గణేష్ ,రాజేందర్ ,రమేష్ ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత లేని చేప పిల్లలు వద్దు డబ్బులు ఇవ్వండి.

సూర్య ఓదెల

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మత్స్య శాఖ జిల్లా డైరెక్టర్ చీట్ల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా మత్స్యకారులకు ఇస్తున్న చేప పిల్లలు నాణ్యత సరిగ్గా లేకపోవ డంతో,అదేవిధంగా విపరీతమైన బుర్కా,మెరిగ రావడం వల్ల చేపలు సరియైన టైంలో అభివృద్ధి చెందడం లేదని ,కావున ప్రతి సంఘానికి సంబంధించి పారితోషకం వారి అకౌంట్లో వేస్తే సంఘం తరపున ఇంకా కొన్ని డబ్బులు సమకూర్చుకొని నాణ్యమైన రవు, బంగారు తీగ, బొచ్చ, గ్యాస్ కట్ మొదలైన నాణ్యమైన చేప పిల్లలను తెచ్చుకొని సంఘాలను అభివృద్ధి చేసుకుంటామని ఆయన అన్నారు. మెరిగ రకం చేప చెరువులో ఎక్కువ శాతం ఉండడంతో నాణ్యమైన చేపల పెరుగుదల లోపించిందని, అలాంటి కల్తీ చేపల వల్ల మత్స్య సంఘాల కుటుంబాలు విపరీతంగా నష్టపోతున్నా యని అన్నారు. వెంటనే ప్రభుత్వం ఆలోచన చేసి ఉచిత చేప పిల్లలకు బదులుగా దానికి సంబంధించిన డబ్బులు సంఘాల అకౌంట్లో వేసి మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో మత్స్యకారులను విస్మరించిందని బడ్జెట్లో మత్స్య పరిశ్రమకు మొండి చేయి చూపించిందని ఆయన అన్నారు. వాళ్లకు ప్రత్యేక నిధులు కేటాయించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు.

# సహకార సంఘాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా అధికారి

సూర్య,రాయికల్

రాయికల్ మండలంలోని అల్లిపూర్ సహకార సంఘాన్ని జిల్లా సహకార అధికారి రఘువరన్ ఆకస్మికముగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన రుణమాఫీ ఖాతాలను,ఫర్టిలైజర్స్ స్టాక్స్ ను పరిశీలించి తగు చూచనలు చేసారు. ఋణ మాఫీ అయిన రైతులకు తొందరలోనే మళ్ళీ రుణాలు అందజేయవలెనని,రైతులకు ఎరువులు పి. ఓ.ఎస్. మిషన్ ద్వారానే అమ్మకం జరపాలని, ఎరువుల నిలువలు రైతులకు అందుబాటులో ఉంచవలేనని సంఘ కార్యదర్శి ఉపేందర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ యాదవ నేని రాజలింగం యాదవ్,సంఘ అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయి కుమార్, సంఘ కార్యదర్శి ఉపేందర్,సిబ్బంది సురేష్,గంగాధర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

## - రేకులపల్లి రవీందర్ రెడ్డి

సూర్య కొడిమ్యాల



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో శనివారం బిజెపి మండల కార్యవర్గ సమావేశం పార్టీ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు రేకులపల్లి రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై మండల కార్యవర్గం తీర్మానం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఎటువంటి షరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలి, రైతులకు పెట్టుబడి సాయం కింద రైతు భరోసా ఎకరానికి 7500 చొప్పున వెంటనే ఇవ్వాలి మండలంలోని పోతారం చెరువు మత్తడిని మరమ్మత్తు చేయాలి డి 2 కాలువ మైసమ్మ చెరువు నుండి డి 1 కాలువ ద్వారా సాగు నీరు అందించాలి, పెన్షన్ దారులకు నెలకు 4.000. రూపాయలు ఇవ్వాలి, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ప్రజలు మద్దతుతో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు అందరూ ఐక్యంగా ఉండి స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. స్థానిక సంస్థలకు సంసిద్ధం కావాలని పార్టీ శ్రేణులను సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు చల్ల శ్రీనివాస్ రెడ్డి, నాంపల్లి రాజేశం, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి వడ్లకొండ బుచ్చిరాములు, బిజెపి మండల నాయకులు అరుణ్ కుమార్ ,సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, కాయత అంజయ్య, బండారి నరేష్, మచ్చ రాజు, కోలకాని సాయిబాబా, గుంటుకు అంజి, బొల్లారం శంకర్, రమణాచారి ,వెంకట్రావు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలి

సూర్య -కోరుట్ల

పట్టణంలోని లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలకు భారీ వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కౌన్సిలర్లు శనివారం జరిగిన మున్సిపల్ సమావేశంలో కోరారు. కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ అన్నం లావణ్యఅధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి సమావేశంలో (7) అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపినారు. సమావేశంలో ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా పట్టణములోని లోతట్టు ప్రాంతాల వార్డులలో ఏర్పడిన గుంతలను స్టోన్ డస్ట్, మొరంతో నింపుటకు అలాగే పట్టణ ప్రజలకు ఇబ్బందులు ఏర్పడకుండా ఉండుటకు తగు చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. ఈ సందర్భంగా ఛైర్పర్సన్ అన్నం లావణ్య మాట్లాడుతూ వర్షాకాల దృష్టా పట్టణములో పలు లోతట్టు ప్రాంతాలలో పట్టణ ప్రజలకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవలసినదిగా మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతిని ఆదేశించినారు. ఇట్టి సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్,మేనేజర్ సి హెచ్. శ్రీనివాస్, టి.పి.ఓ ఎ. ప్రవీణ్ కుమార్ , జె.ఎ.ఓ వి. శివకుమార్ , టి.పి.యస్. రమ్య , ఎ.ఇ. జె. లక్ష్మీ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు , అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# మేధిని లలిత కళా క్షేత్రం విద్యార్థులకు నాట్య మయూరి అవార్డుల ప్రధానం

సూర్య జగిత్యాల

హైదరాబాద్ కు చెందిన శివాని ఆర్ట్స్ అసోసియేషన్ వారు త్యాగరాజాగానసభ చిక్కడపల్లి లో బోనాల పండగ సందర్భంగా వివిధ రంగాల వారికి శనివారం కళా రత్న అవార్డ్స్, నాట్య మయూరి అవార్డ్స్ అందజేశారు. ఇందులో బాగంగా జగిత్యాల జిల్లా కు చెందిన మేదిని లలిత కళా క్షేత్రం పిల్లలు, గురువులు శ్రీ నాట్య సామ్రాట్ బొమ్మిడి నరేష్ కుమార్ పాల్గొన్నారు. పిల్లలకు మహాదేవుని నిత్యశ్రీ, హంసిక, బద్రి శ్రేయన్షి, ధోనకొండ హిమశ్రీ, ముతుర్ల విరనిక, శివాష్టకం నృత్యం ప్రదర్శించారు. పిల్లలకు శివాని ఆర్ట్స్ అధ్యక్షులు బాపన పెల్లి పరమేశ్వర, వినుకొండ ఎమ్మెల్యే జి వి లీలావతి ఆంజనేయులు పిల్లలకు నాట్య మయూరి అందజేశారు. గురువునాట్యసామ్రాట్ బొమ్మిడి నరేష్ కుమార్ కు కళా రత్న అందజేశారు.



# కస్తూరిభా గాంధీ పాఠశాల విద్యార్థినులకు చట్టాలపై అవగాహన

సూర్య జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రంలోని కస్తూరిభా గాంధి విద్యాలయంలో, మహిళా సాధికారత టీం వారు విద్యార్థినులకు శనివారం చట్టాలపై అవగాహన నిర్వహించారు. బేటి బచావో బేటి పడావో పథకం గురించి, మహిళా హక్కుల గురించి, సాధికారత గురించి చెప్పారు. బాల్య వివాహాల వల్ల వచ్చే నష్టం గురించి, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి కూడా వివరించారు. సెల్ ఫోన్ వాడడం వల్ల వచ్చే నష్టాల గురించి, పిల్లల లో వ్యక్తిగత వికాసం ఎలా పెంపొందించుకోవాలి అనేదాని గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ గౌతమీ, పాఠశాల ఉపాధ్యాయులు, సఖి లీగల్ కౌన్సిలర్ లావణ్య, మహిళ సాధికారత కేంద్రం డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ కే. అశ్విని ,టీమ్ మెంబర్స్ గౌతమి, స్వప్న విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో న్యాయ సేవా సదస్సు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

ప్రభుత్వ బాలికల జూనియర్ కళా శాల కరీంనగర్ లో శనివారం కళా శాల ప్రిన్సిపాల్ కే రవీందర్ రెడ్డి అధ్యక్షతన న్యాయ సేవా సదస్సు ఉమెన్ సెంట్రిక్ స్కీమ్ స్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించ నైనది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జూనియర్ సివిల్జడ్జ్ వెంకటేష్ వినియోగ చట్టాల గురించి వివరించారు. అదేవిధంగా డిఎల్ఎస్ఏ ఉమెన్ సెంటర్ స్కీమ్స్ చట్టాల గురించి వివరించారు. షీ టీం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలత స్మార్ట్ ఫోన్ ఉపయో గాలు అనర్థాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. కౌమారదశలో విదా ర్యర్థులపై సినిమాల ప్రభావం గురించి చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంపత్ వివరించారు. ప్రతి విద్యార్థి పూర్తిస్థాయిలో చట్టాలపై అవగాహన ఉన్నప్పుడే సామాజిక రుగ్మతలను పారదోలే అవకాశం ఉందని వక్తలు అభిప్రాయ పడ్డారు. ఇట్టి కార్యక్రమంలో డా.జి వెంకట రాజి రెడ్డి, కేడిఎస్ సూపర్వైజర్ స్వప్న ,శ్రీలత ,డిహెచ్ఈ డబ్ల్యు కోఆర్డినేటర్, అధ్యాపకులు మాధవి, లత ,పూజ తోపాటు సీనియర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సౌదీలో జిల్లా వాసి అదృశ్యం

సూర్య బీర్పూర్

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రానికి చెందిన కందుల తిరుపతి (35) సౌదీలో అదృశ్యం అయినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. బీర్పూర్ లో శనివారం వారు మాట్లాడుతూ జిద్దాలోని గ్రీన్ రెడ్ కంపెనీలో పని చేసే తిరుపతి చివరిసారి 2023 డిసెంబర్ 7 న కుటుంబ సభ్యులతో మాట్లాడాడని, అప్పటి నుంచి ఇతని ఆచూకీ లేదని కన్నీరు మున్నీరుగా విలపించారు. తిరుపతికి భార్య అనూష, కుమారులు శ్రీవర్ధన్, శ్రీజన్ ఉన్నారు.